


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

కర్నూలు నంద్యాల

బుధవారం| 10 డిసెంబరు 2025

పేజీలు 8


## సాంకేతిక తప్పిదం..

# జనానికి తలనొప్పి

- వందల సంఖ్యలో చలానాలు వేసిన రవాణా శాఖ
- కట్టొద్దంటూ అధికారుల విన్నపం



సాంకేతిక లోపంతో జారీ అయిన ఈ-చలానా

**సూర్య ప్రతినిధి, కర్నూలు :** రవాణా శాఖ కంప్యూటర్‌లలో తలెత్తిన చిన్న సాంకేతిక లోపం భారీ సంఖ్యలో జరిమానాలు విధిస్తూ చలానాలు ఆయా వాహనాల నంబర్లకు జోడించారు. రూ. 150ల నుండి వేల రూపాయలు జరిమానా విధిస్తూ పంపిన చలానాలు చూసి జనం అవాక్కు అవుతున్నారు. సుమారు ఏడాది క్రితం 2023నవంబరులో ట్రాఫిక్ రూల్స్‌ను అతిక్రమించారంటూ రాజమండ్రి మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ ప్రణీత్ కుమార్ గరికి ముక్కు పేరుపై చలానాలు ఆయా వాహనాల నంబర్ల ఖాతాలో పడ్డాయి. అయితే ఈ విషయం వాహన యజమానుల మొబైల్ నెంబర్లకు ఎస్ఎంఎస్ రాకపోవడంతో ఎవరికీ ఈ విషయం తెలియదు. పోలీస్ అధికారులు సుప్రీం కోర్టు, హైకోర్టు ఆదేశాల ప్రకారం హెల్మెట్ ధరించని వారికి జరిమానా విధించేందుకు ఆపిన సందర్భంలో విషయం బయటకి వస్తోంది. అయితే తామెప్పుడు రాజమండ్రి వెళ్లామని రాజమండ్రికి సంబంధించని వాహనదారులు ప్రశ్నిస్తూ అధికారులతో వాగ్వివాదానికి దిగుతున్న సందర్భాలు రహదారులపై కనిపిస్తున్నాయి. ఈ అంశంపై కొందరు రాజమండ్రి

మిగతా 2లో

## రెవెన్యూ నిర్లక్ష్యం

# పేదలకు అందని న్యాయం..!

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక మండల స్థాయిలో బాధితులకు అందని ద్రాక్షగా మారింది. సాధారణంగా మండల స్థాయిలో భూ సమస్యలు, పంచాయతీ సమస్యలు పోలీస్ స్టేషన్ సమస్యలు ఇలా పలురకాల సమస్యలకు స్థానికంగా ఉండే అధికారులకు ఫిర్యాదు చేయాలి ఇలాంటి సమస్యలకు ప్రభుత్వం ఒకరోజు కేటాయించి పిజిఆర్ఎస్ ద్వారా రాష్ట్ర స్థాయిలో పర్యవేక్షిస్తూ కార్యక్రమం ద్వారా ప్రజలకు న్యాయం అందుతుందా లేదా అని పరిశీలిస్తుంది. అలాగే జిల్లా స్థాయిలో కలెక్టర్ల నిఘా కూడా ఉంటుంది. అటువంటి కార్యక్రమానికి సంబంధించి మండల స్థాయిలో న్యాయం అందకనో లేక కలెక్టరేట్‌లోని కలెక్టర్‌కే వారి సమస్యలను విన్నవించుకోవాలని బాధితులు కలెక్టరేట్‌కు ఫిర్యాదులు తీసుకొని వచ్చేస్తున్నారు.

మిగతా 2లో

- కలెక్టరేట్‌కు క్యూకడుతున్న బాధితులు




కర్నూలు కలెక్టరేట్ కార్యాలయం

## జిల్లా సాధన కోసం..

# నేడు ఆదోని బంద్




- మద్దతు పలికిన పలు రాజకీయ పార్టీలు, పలువురు నేతలు

**ఆదోని టౌన్, మేజర్ న్యూస్:** ఆదోనిని జిల్లాగా ఏర్పాటుచేయాలని డిమాండ్ చేస్తూ నాలుగు వారాలుగా నిరాహార దీక్షలు నిరసనలతో ఆదోని పట్టణం అట్టుడుగుతున్న వేళ.. ఆదోని జిల్లా సాధన కోసం జిల్లా సాధన సమితి జేఏసీ నాయకులు

మిగతా 2లో

## సింగిల్ డెస్క్ దరఖాస్తులను

# నిర్ణీత గడువులో పూర్తి చేయాలి

నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాజకుమారి

## వెల్దుర్తి జ్యోతిబాపూలే పాఠశాలలో

# ఏసీబీ తనిఖీలు

**వెల్దుర్తి,మేజర్‌న్యూస్ :** వెల్దుర్తిలోని మహాత్మా జ్యోతిబాపూలే బీసీ బాలికల గురుకుల పాఠశాలలో ఏసీబీ అధికారులు మంగళవారం రాత్రి తనిఖీలు నిర్వహించారు. వివరాల్లోకి వెళితేపాఠశాల ప్రిన్సిపాల్ షభానాబేగం పాఠశాలకు సంబంధించిన వంట నూనె తీసుకెళ్లుతున్నట్లు సమాచారం రావడంతో ఏసీబీ అధికారులు ఆమె కారును తనిఖీ చేశారు.ఆమె కారులో నుంచి నూనె పెట్టెలు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం తెలుస్తుంది.

మిగతా 2లో

# సొంత వైద్యం శరీరానికి చేటు

- నకిలీ మందులను అరికట్టండి
- ఏడి కార్యాలయం ప్రారంభోత్సవంలో కలెక్టర్ డా.,ఏ.సిరి,ఎమ్మెల్యే గౌరు చరితా



శిలాఫలకాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే

**కర్నూలు వైద్యం, మేజర్‌న్యూస్ :** సొంత వైద్యం శరీరానికి మంచిది కాదని జిల్లా కలెక్టర్ డా.ఏ సిరి, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డిలు అన్నారు. మంగళవారం కర్నూలు ప్రభుత్వ ప్రాంతీయ కంటి ఆసుపత్రి సమీపంలో రూ. 2.78 కోట్ల వ్యయంతో 9డిప్యూటీ డైరెక్టర్స్ ఏడి కార్యాలయం వర్చువల్‌గా రిబ్బన్‌కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డా.ఏ సిరి మాట్లాడుతూ ఈ భవనంలో డిప్యూటీ డైరెక్టర్స్ డ్రగ్ కంట్రోల్ మరియు రీజనల్ ల్యాబొరేటరీ భవనాలు ఉన్నాయన్నారు. ఔషధ దుకాణాలలో నకిలీ మందులు అమ్మిన వారిపై కఠిన చర్యలుంటాయని తెలిపారు. ప్రజలకు మందుల చీటీ లేకుండా మందులు ఇవ్వకూడదని సూచించారు.

మిగతా 2లో



ల్యాబొరేటరీని రిబ్బన్ కట్ చేస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే

# రెవెన్యూ నిర్లక్ష్యం పేదలకు అందని న్యాయం..!

**(మొదటి పేజి తరువాయి)**

ఈ సోమవారం నాటి పిజిఆర్ఎస్‌ను పరిశీలిస్తే మండల స్థాయిలో సమస్యల పరిష్కార వైఫల్యం స్పష్టమవుతుంది.

**పెరిగిన ఫిర్యాదులు-మండలాలు విఫలమైనట్లేనా :** కర్నూలు కలెక్టరేట్‌కు మొత్తం 289ఫిర్యాదులు అందాయి. ఇందులో 134ఫిర్యాదులు రెవెన్యూ శాఖకు సంబంధించినవి. సర్వే డిపార్ట్‌మెంట్‌కు సంబంధించినవి 35 ఫిర్యాదులున్నాయి. అలాగే జిల్లావ్యాప్తంగా మొత్తం 523ఫిర్యాదులు అందగా అందులో రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌వి 177, సర్వే డిపార్ట్‌మెంట్‌వి 50, పంచాయతీ శాఖవి 17గా నమోదయ్యాయి. అంటే జిల్లావ్యాప్తంగా రెవెన్యూ శాఖకు సంబంధించి 177 ఫిర్యాదులు ఉండగా కర్నూలు కలెక్టరేట్‌కు వచ్చినవే 134 అంటే మండల స్థాయిలో కేవలం 43ఫిర్యాదులు మాత్రమే నమోదయ్యాయి. ఈ సంఖ్యలను గమనిస్తే రెవెన్యూ శాఖలోనే అత్యధికంగా ఫిర్యాదులు వస్తున్నాయని స్పష్టమవుతుంది. ఈ నేపథ్యంలో ఈ ఫిర్యాదుల సంఖ్యపై అనుమానించాల్సిన అవసరం కలుగుతుంది.

**సమస్యలను జఠిలం చేస్తున్న మండల కార్యాలయాలు :** మండల రెవెన్యూ కార్యాలయాలు బాధితుల సమస్యలకు పరిష్కారం అందించే విధంగా కాకుండా సమస్యలను జఠిలం చేసే విధంగా అక్కడ పరిష్కారాలు జరుగుతున్నాయి. ప్రధానంగా ఎమ్మిగనూరు, ఆదోని, గోనెగండ్ల, పత్తికొండ, కోడుమూరు వంటి నియోజకవర్గాల పరిధిలోని మండలాల్లో ప్రధానంగా భూముల మ్యూటేషన్ ప్రక్రియలో అంతులేని జాప్యం, పట్టాదారు పాస్ పుస్తకాల్లో దొర్లిన తప్పుల సవరణకు కొర్రీలు పెట్టడం, వెబ్‌ల్యాండ్ కోటాలో భూమి వివరాలు నమోదు చేయకపోవడం వంటి సమస్యలతో రైతులు కుమిలిపోతున్నారు. వారసత్వ మార్పిడిలో విఆర్ఓల వేధింపులు, చేతివాటం, పొలం హద్దుల కోసం దరఖాస్తు చేస్తే సర్వేయర్లు ఉద్దేశపూర్వకంగా జాప్యం చేయడం, లేక రాకపోవడం, నిషేధిత జాబితా (22ఏ)నుండి పట్టా భూములను తొలగించడంలో నిర్లక్ష్యం వంటి ప్రధాన సమస్యలు మండల స్థాయిలో బాధితులను వెంటాడుతున్నాయి. అలాగే ఆదాయ ధృవీకరణ పత్రాల జారీలో కూడా కాలయాపన చేయడం అధికారుల బాధ్యతారాహిత్యానికి నిదర్శనంగా అనిపిస్తుంది.

**ప్రశ్నించబడుతున్న అధికారుల పనితీరు :** మండలాల్లో అధికారులు సకాలంలో స్పందిస్తూ ఫిర్యాదులను సక్రమంగా పరిష్కరిస్తూ ఉంటే ప్రతి సోమవారం కలెక్టరేట్‌లో జరిగే పిజిఆర్ఎస్‌కు వందలాది ఫిర్యాదులు ఎందుకు వస్తాయన్నది అధికారుల పనితీరును ప్రశ్నిస్తుంది. బాధితులు వందలు, వేల రూపాయలు ఖర్చు చేసుకుని పిల్లాపాపలతో ఆదుకోండి మహాప్రభో అంటూ జిల్లా కేంద్రానికి వస్తున్నారంటే మండల స్థాయిలో వ్యవస్థ ఎంతలా విఫలమైందో అర్థం చేసుకోవచ్చు. మండల స్థాయిలో ఎప్పటి నుండో ఇవే సమస్యలు సామాన్యుడిని వెంటాడుతూ వస్తున్నాయి. అధికారులు మారుతున్నారు తప్ప సమస్యలు తగ్గడం లేదు. దీనిపై ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ తహశీల్దార్ కార్యాలయాల్లో జవాబుదారీతనం పెంచి సామాన్యులకు క్షేత్రస్థాయిలోనే ఫిర్యాదులపై న్యాయం జరిగేలా ఉక్కుపాదం మోపాలని జిల్లా ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# సొంత వైద్యం శరీరానికి చేటు

**(మొదటి పేజి తరువాయి)**

యాంటీ బయాటిక్స్ అధిక మోతాదులో తీసుకోవడం శ్రేయస్కరం కాదన్నారు. దీనివల్ల మానవ శరీరంలో రోగ నిరోధక శక్తి క్షీణిస్తుందని, ఇతర రోగాల బారిన పడే ప్రమాదం ఉందని తెలియజేశారు. ఈ ల్యాబొరేటరీలో ఇంకా అత్యాధునిక పరికరాలు వస్తాయన్నారు. అన్ని జిల్లాల నుండి వచ్చే మందులను ఇక్కడ పరీక్షించి ఆమోదిస్తారన్నారు. కాలం చెల్లిన మందుల వివరాలను ప్రజలకు తెలియజేస్తూ అవగాహన కల్పిస్తారన్నారు. ల్యాబొరేటరీలోని పరికరాలను పరిశీలించి వాటి పనితీరుపై సంబంధిత టెక్నీషియన్లు, అధికారులను విచారించారు. ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి పెద్ద పీఠ వేస్తే వారికి నాణ్యమైన వైద్యసేవలు అందించే దిశగా అడుగులు వేస్తుందన్నారు. పేదలకు ఉచితంగా రూ.25లక్షల వరకు నాణ్యమైన వైద్యం అందిస్తుందన్నారు. చిన్న చిన్న రోగాలకు ప్రజలు సొంతంగా మందులు వాడడం మంచిది కాదని సూచించారు. ప్రకృతి పరంగా జబ్బును నయం చేసుకోవడం శరీరానికి మంచిదని తెలిపారు. విదేశాలలో డాక్టర్ ఆమోదించిన మందుల చీటీ లేని పక్షంలో ఔషధ దుకాణాల



ల్యాబొరేటరీని పరిశీలిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే

యజమానులు మందులిచ్చే పరిస్థితే ఉండదని తెలిపారు. మన దేశంలో విచ్చలవిడిగా మందులు కొని వాడుతున్నారన్నారు. దీనిని తగ్గించే చర్యలు నిక్కచ్చిగా పాటించాలని ఔషధ దుకాణ యజమానులను కోరారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ బాస్కర్, డిసిహెచ్ఎస్ డా.జఫ్రుల్లా, డా. నాగ కిరణ్ కుమార్, డా. హరితేజ, డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు హనుమన్న, జయరాముడు, సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.

# సింగిల్ డెస్క్ దరఖాస్తులను నిర్ణీత గడువులో పూర్తి చేయాలి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్** : సింగిల్ డెస్క్ ద్వారా అర్జీదారులు సమర్పించిన దరఖాస్తులను నిర్ణీత గడువులోపే పరిష్కరించి నూతన పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం అందించాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి అధికారులను ఆదేశించారు. మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా పరిశ్రమలు, ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో జిల్లా పరిశ్రమల మేనేజర్ ఎస్ మహబూబ్‌బాషా, ఎల్‌డిఎం రవీంద్రకుమార్, డీఆర్‌డీఏ పీడీ శ్రీధర్‌రెడ్డి, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ సింగిల్ డెస్క్ విధానంలో పరిశ్రమల స్థాపనకు వచ్చిన దరఖాస్తులను అవసరమైన అన్ని పత్రాలు అర్జీదారుల నుంచే తెప్పించుకుని తిరిగి పంపకుండా శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అలాగే ఆర్ కృష్ణాపురంలోని హస్తకళల స్టోన్ మర్చంట్లను మరింత ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో పారిశ్రామికాభివృద్ధి కోసం 4 కొత్త ప్రాజెకర్టులను ఏర్పాటు చేసే అవకాశం ఉందనివాటికి తగిన స్థలాలను గుర్తించి యాజమాన్యాలతో చర్చించి వివరాలను ఇన్‌వెస్ట్‌మెంట్ ట్రాకర్‌లో అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. జిల్లాలోని ప్రభుత్వ కళాశాలల్లో నిర్ణీత లక్ష్యాలను అధిగమించి జాబ్ మేళాలు నిర్వహించడంతో పాటు యువతీ యువకుల నైపుణ్యాలను పెంపొందించేలా శిక్షణా కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. అనంతరం జాబ్‌మేళా పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు.

**జనవరి మూడో వారంలో స్వయం ఉపాధి శిక్షణా సంస్థ ప్రారంభం** : జిల్లాలోని నిరుద్యోగ యువతకు శిక్షణ ఇవ్వడానికి యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థను జనవరి మూడో వారంలో ప్రారంభించే చర్యలు జరుగుతున్నాయని కలెక్టర్ రాజకుమారి తెలిపారు. మంగళవారం జరిగిన సమావేశంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ మేనేజర్ నరసింహరావు,ఎల్‌డిఎం రవీంద్రకుమార్, డీఆర్‌డీఏ శ్రీధర్‌రెడ్డిలు పాల్గొన్నారు. కలెక్టర్‌మాట్లాడుతూ జిల్లాలో ఉన్న యువతకు మెరుగైన నైపుణ్య మెళకువలు అందించడానికి యూనియన్ బ్యాంకు ఆధ్వర్యంలో గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఇంటర్, పాలిటెక్నిక్ తదితర కోర్సులు చదివిన యువతకు ఉచిత శిక్షణ ఉంటుందన్నారు.

# చోరీ కేసు నమోదు

**కొలిమిగుండ్లమేజర్,న్యూస్:** కొలిమిగుండ్ల మండలంలోని చింతలాయపల్లె గ్రామంలో ఎస్. వెంకట కృష్ణా రెడ్డి, అబ్దుల్లాపురం గ్రామానికి వెళ్తూ దారిలో ఉన్న మసీదు ప్రక్కన తన రేకుల షెడ్‌లో 18 పొట్టేళ్లను పెట్టుకొని ఉండగా అందులో నుండి సుమారు రూ. 60వేల రూపాయలు విలువ చేసే 4 పొట్టేళ్లను గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకుపోయారని ఫిర్యాదు చేయడం జరిగింది.

**వరకట్నం కేసు నమోదు :** కొలిమిగుండ్ల మండలం కోరుమానుపల్లె గ్రామంలో షేక్ షెబాన బేగం అను మహిళను తన భర్త మస్తాన్ వలి మరియు తన అత్త మామలు మానసికంగా, శారీరకంగా ఇబ్బందులు పెడుతూ మరియు అదనపు కట్నం తీసుకొని వేధిస్తున్నారని ఫిర్యాదు చేయడంతో వరకట్నం కేసు నమోదు చేయడమైనది.

# సాంకేతిక తప్పిదం..జనానికి తలనొప్పి..

**(మొదటి పేజి తరువాయి)**

ట్రాన్స్‌పోర్టు కార్యాలయానికి ఫోన్ చేసి తాము రాజమండ్రి మొహమే చూడలేదని తమకెలా జరిమానా విధించారని ప్రశ్నించారు. దీనిపై రాజమండ్రి రవాణా శాఖ అధికారులు స్పందిస్తూ సాంకేతిక తప్పిదం వల్ల ఎంవిఐ పేరుపై జరిమానా పడిందని దీనిని ప్రజలు పట్టించుకోవాల్సిన అవసరం లేదని స్పష్టం చేస్తున్నారు. ఈ తప్పిదాన్ని త్వరలోనే సరిదిద్దుతామని వారు పేర్కొంటున్నారు. సాంకేతిక తప్పిదంతో ప్రజల్లో ఏర్పడిన గందరగోళానికి త్వరలోనే తెరదించుతామని స్పష్టం చేశారు.

# జిల్లా సాధన కోసం.. నేడు ఆదోని బంద్

**(మొదటి పేజి తరువాయి)**

బుధవారం ఆదోని బంద్ కు పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వంపైన అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పైన ఒత్తిడి తెచ్చే విధంగా ఐదు నియోజకవర్గాల ప్రజలందరి తరఫున వారి న్యాయమైన ఆకాంక్షను బలంగా వినిపిస్తామని జేఏసీ నాయకులు తెలిపారు. బుధవారం రోజున జరిగే ఆదోని బంద్ ను ప్రతి ఒక్కరూ దిగ్విజయం చేయాలని కోరారు. ఈ బంద్ కు పలు రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు మద్దతుగా నిలిచాయి. అంతేకాకుండా తెలుగుదేశం పార్టీ తరఫున మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు, వైసీపీ పార్టీ తరఫున మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి, అలాగే రాష్ట్ర కురుబ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప, టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు, సూరం భాస్కర్ రెడ్డిలు తమ సంఘీభావాన్ని, సంపూర్ణ మద్దతును తెలియజేశారు. ఆదోని ప్రాంత ప్రజల తరఫున తామందరూ కలిసికట్టుగా నిలబడతామని స్పష్టం చేశారు. అయితే ఈ బంద్ తోనైనా కూటమి ప్రభుత్వం ఇక్కడి ప్రజాభిప్రాయాన్ని గౌరవించి ఆదోనిని జిల్లాగా ప్రకటిస్తుందా? లేక యధావిధంగా కొనసాగిస్తుందా? అనేది వేచి చూడాలి.

# వెల్దుర్తి జ్యోతిబాపూలే పాఠశాలలో ఏసీబీ తనిఖీలు

**(మొదటి పేజి తరువాయి)**

అనంతరం ఆమెను పాఠశాలకు తీసుకెళ్లి విచారించారు. బాలికల వసతి గృహం కావడంతో స్థానిక పోలీసుస్టేషన్కు చెందిన మహిళా కానిస్టేబుల్ను తీసుకెళ్లి పాఠశాల లో తనిఖీలు చేపట్టారు. సరుకుల వివరాలు వాటిపరిమాణాలను, నాణ్యతను పరిశీలించారు. అయితే తనిఖీ విషయంపై అధికారులను అడగగా ఎలాంటి సమాచారం అందించలేదు. తమశాఖకు సంబంధించిన ఉన్నతాధికారులు బుధవారం వివరాలు తెలుపుతారని వెల్లడిస్తున్నారు. అయితే ఈ విషయంపై ప్రిన్సిపాల్ షభానాబేగంను చరవాణిలో సంప్రదించగా ఆమె స్పందించలేదు.

# ద్విచక్రవాహనాలు దొంగిలించిన వ్యక్తి అరెస్టు





వివరాలు వెల్లడిస్తున్న డిఎస్పీ బాబు ప్రసాద్, స్వాధీనం చేసుకున్న ద్విచక్ర వాహనాలు

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** ద్విచక్ర వాహనాలు దొంగిలించిన వ్యక్తిని మంగళవారం అరెస్టు చేసి, 42బైక్‌లను అరెస్టు చేసినట్లు కర్నూలు డిఎస్పీ బాబు ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 10రోజుల క్రితం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో ఓ ద్వచక్ర వాహనం కనబడకుండా పోవడంతో కర్నూలు త్రీ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేసిన పోలీసులు అనంతపురం జిల్లా కక్కలపల్లికి చెందిన పోతుల జాకబ్ దొంగలించినట్లు గుర్తించారన్నారు. జాకబ్‌ను విచారించగా మొత్తం 42ద్విచక్ర వాహనాలు దొంగతనం చేసినట్లు తేలిందన్నారు. మొత్తం 42ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు డిఎస్పీ తెలిపారు.

# అవుకు ఆయకట్టు మాత్రమే వరి పండించుకోవచ్చు

**అవుకుమేజర్,న్యూస్:** అవుకు ఆయకట్టు రైతులు మాత్రమే అవుకు రిజర్వాయర్ కింద వరి పండించుకోవచ్చని అవుకు మండల అద్యక్షుడు చల్లా రాజశేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన అద్యక్షతన అవుకు మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవుకు ఆయకట్టు తప్ప వేరే




మండల సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

వారందరూ ఆరుతడి పంటలు మాత్రమే వేసుకోవాలని వాటికి మాత్రమే రిజర్వాయర్ నుండి నీటిని ఇవ్వడం జరుగుతుందని అధికారులు తెలిపారని అన్నారు. సమావేశానికి హాజరైన ఎస్.ఆర్.బి.సి డి.ఈ మల్లికార్జున సమావేశంలో చల్లా రాజశేఖర్ రెడ్డి అడిగిన ప్రశ్నలకు సమాధానాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిపి రిజర్వాయర్ మరమ్మత్తులపై ఏమి చేస్తున్నారని ఇంజనీర్‌ను ప్రశ్నించారు. ఇందుకు సమాధానంగా త్వరలోనే వాటికి సంబంధించిన మరమ్మత్తులు పూర్తి చేయడానికి సన్నాహాలు చేస్తున్నట్లు ఆయన సభ దృష్టికి తెచ్చారు. తరువాత పాఠశాల విద్యా విషయంగాను ఎం.ఈ.ఒ శ్రీధర్‌రావు సభలో ప్రసంగిస్తూ మెగా పేరెంట్స్ మీటింగ్‌ను విజయవంతంగా నిర్వహించడం జరిగిందని అన్నారు. అలాగే సీజనల్ వ్యాధులపట్ల తీసుకోవలసిన జాగ్రత్తల గురించి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వైద్యులు డాక్టర్ అభినయ్ సభకు తెలియజేశారు. తదితర అన్ని శాఖలకు సంబంధించి ఆయా అధికారులు సభకు నివేదికలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మల్లికార్జున రెడ్డి, ఎంపిడిఒ రామకృష్ణవేణి, కార్యాలయ ఎ.ఒ శ్రీరాములు, పలువురు మండలస్థాయి అధికారులు, ఎంపిటిసీ సభ్యులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

# శనగ పంటలో చీడపురుగుల నివారణ.. ఏఓ

**-పీరు సాహెబ్ పేటలో పొలం పిలుస్తుంది కార్యక్రమం**

**మిడుతూరు మేజర్ న్యూస్ :** శనగ పంటలో వచ్చే చీడ పురుగులపీడలపై రైతులకు వ్యవసాయాధికారులు ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తున్నామన్నారు మండలంలోని పీరు సాహెపేట గ్రామంలో మంగళవారం నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో నందికొట్కూరు వ్యవసాయ సంచాలకులు గిరీష్,ఆర్ఏ ఆర్ఎస్సైంటిస్ట్ శివరామకృష్ణ, మండల వ్యవసాయ అధికారి ఎం. పీరు నాయక్ పాల్గొని ముఖ్యంగా శనగ లో పచ్చ



పురుగు మరియు ఎండు తెగులు గుర్తించడం జరిగింది. ఎండు తెగులు నివారణకు యమామెక్టిన్ బెంజోయేట్, ఎండు తెగులు కు సాఫ్ బ్లట్రాక్స్ పిచికారి చేయాలన్నారు. రైతులకు ఉపయోగపడే విధంగా రైతులకు ఎప్పటికప్పుడు సూచనలు సలహాలు ఇస్తామని మండల వ్యవసాయ అధికారి పీరు నాయక్అన్నారు. ఈ కార్యక్రమం రైతులకు మెరుగైన సేవలు అందించడం కోసమే పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తోందని నందికొట్కూరు వ్యవసాయ సంచాలకులు గిరీష్ తెలిపారు. ఏఈఓలు అశోక్, మల్లికార్జున్ రెడ్డి ఆర్ ఎస్ కే సిబ్బంది నూర్జహాన్ రాముడు అశోక్ రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# మిరప పంటపై సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

**– డ్రిపి ఇరిగేషన్‌పై 100శాతం రాయితీ కల్పిస్తాం– కె.బి.కె శాస్త్రవేత్త**

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** మిరప పంటకు బూడిద తెగలు ఆశిస్తుందని, రైతులు జాగ్రత్త వహించి సస్యరక్షణ చర్యలు చేపట్టాలని కేబికే శాస్త్రవేత్త మౌనిక, ఉద్యానవన శాఖ అధికారిణి అపర్ణలు పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని సూగూరు గ్రామంలో మిరప పంటపై ఎస్సీ రైతులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, డ్రిప్ ఇరిగేషన్‌పై 100శాతం రాయితీ కల్పించడం జరుగుతుందన్నారు. మిరప పంటకు వైరస్ తెగుళ్లు, ఆకుముడత జెమిని



రైతులనుద్దేశించి మాట్లాడుతున్న ఉద్యానవన శాఖ అధికారిణి

వైరస్, కుకుంబర్ వైరస్ మొప్పుకుళ్లు తెగులు సోకుతుందని రైతులు జాగ్రత్త వహించి పంటపై మందులు స్ప్రే చేయాలని రైతులకు తెలిపారు. పంటపొలంలో పసుపు నీలపు రంగు, జిగురు ఆట్టలు ఏర్పాటు చేయాలన్నారు. రైతులు పంటమార్పిడి పద్ధతి చేపట్టాలన్నారు. ఒకే సీజన్లో రెండు, మూడు పంటలు పండించాలన్నారు. 2.5 ఇంచులు బీరు నీరు కలిగిన రైతులకు ఆయిల్ పామ్ మొక్కలు రాయితీపై ఇవ్వడం జరుగుతుందన్నారు. రసాయనిక ఎరువులు తగ్గించి సేంద్రీయ ఎరువులు వాడాలని రైతులకు తెలియజేశారు. రైతులు ఉద్యాన పంటలు కూడ పండించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ మండల అధికారి పద్మశ్రీ, గ్రామ ఉప సర్పంచ్ గోపినాథ్, నీటి సంఘం అధ్యక్షులు నరసింహా, టీడీపీ నాయకులు ఇబ్రాయిల్, పంచాయతీ కార్యదర్శి స్వామినాథ్, విహెచ్ఏ మాదన్న, విఐఏలు సుభాన్, విజయ్, రంజాన్ శేఖర్, లక్ష్మీరెడ్డి, రాజేష్, సురేంద్రబాబు, గ్రామ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పరిశుద్ధ జన్మోత్సవ 133వ చర్చి ప్రతిష్ఠ వార్షికోత్సవం

**-ముత్యాలపాడుకు పూర్వ వైభవం కల్పిస్తాం**

**-బిషప్ కామనూరు సంతోష్ ప్రసన్న రావు**

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** చాగలమర్రి మండల పరిధిలోని ముత్యాలపాడు గ్రామంలో మంగళవారం పరిశుద్ధ జన్మో త్సవ 133వ ప్రతిష్ట వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఈ ప్రతిష్ట ఆరాధనలు ముత్యాలపాడు డీనరీ చైర్మన్ రెవరెండ్ జీవి చంద్రశేఖర, అధ్యక్షతన ఆధ్యాత్మిక క్రైస్తవ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ ప్రతిష్ట ఆరాధన కార్యక్రమానికిసంఘ కాపరి సంఘ పెద్దలు సంఘము క్రైస్తవ సోదరా సోదరీమణులతో పాటు వివిధ జిల్లాల నుండి పెద్ద ఎత్తున పాల్గొని ఏసుక్రీస్తు బోధనలను ప్రత్యేక ఆరాధనలలో పాల్గొన్నారు. మంగళవారం దేవాలయ ప్రతిష్ట ఆరాధన సందర్భంగా నంద్యాల అధ్యక్ష ఖండపు బిషప్ రైట్ రెవరెండ్ కామనూరుసంతోష్ ప్రసన్న రావు క్రైస్తవులు ఉద్దేశించి ప్రసంగిస్తూ ప్రేమ సంతోష సమాధానంతో ఆధ్యాత్మిక జీవితాన్ని అలవర్చుకోవాలన్నారు. ఏసుక్రీస్తు సర్వ మానవాళి కోసం స్వయానా ఈ లోకంలోకి వచ్చిపలు సేవలు చేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా కుష్ఠ రోగుల మధ్య సేవ చేయడం, మనం చేసిన తప్పుల నిమిత్తం ఆయన బలియాగం కావాల్సి వచ్చిందన్నారు. కావున ప్రతి ఒక్కరూ సేవ ఆధ్యాత్మికంగా ఉండాలని సూచించారు. ఈ ప్రతిష్ట నిర్మాణం కోసం 133 సంవత్సరాల క్రితం ప్రతిష్టించిన మిషనరీ రెవరెండ్



క్రైస్తవాలనుదేశించి ప్రసంగిస్తున్న బిషప్ ,ఆరాధనలో పాల్గొన్న క్రైస్తవ సోదర సోదరీమణులు

డిండి షెఫర్డ్ ఆనాడు ఈ గ్రామం పై చూపిన ప్రేమ సమానత్వం సహోదర భావంతో ఆలయ నిర్మాణంతోపాటు విద్యా వైద్యలయాలను కూడా ఏర్పాటు చేశారని ప్రశంసించారు. షేప్పర్డ్ దొరను ఆదర్శంగా తీసుకొని ఈ పరిశుద్ధ జన్మోత్సవ ఆలయ ప్రాంగణాన్ని అభివృద్ధి చేద్దామన్నారు. ఈ ఆరాధనలో నంద్యాల అధ్యక్ష ఖండపు పాలకవర్గ రెవరెండ్ నందం ఐజేక్,రెవరెండ్లు ఐజిక్ ప్రసన్న రావు అనిల్, సంపత్, చెంచుల రవీంద్రనాథ్, బెంజిమెన్, రవికుమార్, సువార్తయ్య ఇతర మత గురువులు సంఘ కాపరి కామిరెడ్డి ప్రసన్నకుమార్, సంఘ పెద్దలు సంఘము పాల్గొన్నారు అనంతరం వచ్చిన క్రైస్తవ సోదర సోదరీమణులకు ప్రేమ విందును ఏర్పాటు చేయడం జరిగింది.

# విద్యుత్ షాట్‌సర్క్యూట్ తో గుడిసె దగ్ధం

**- రూ. 5లక్షల ఆస్తి నష్టం**

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** గోనెగండ్ల మండల పరిధిలోని ఎర్రబాడు గ్రామంలో విద్యుత్ షాట్ షర్క్యూట్ కారణంగా కుమ్మరి శ్రీనివాసులకు చెందిన గుడిసె దగ్ధమైంది. దాదాపు రూ. 5లక్షల ఆస్తి అగ్నికి ఆహుతైంది. ఇంటి యజమాని శ్రీనివాసులు ఆయన భార్య, పిల్లలు కట్టు బట్టలతో నిలవాల్సి వచ్చింది. శ్రీనివాసులకు భార్య లలితమ్మ, కుమారుడు ఓబిలేషు, కుతురు మల్లేశ్వరి ఉన్నారు. గత వారం రోజులు క్రితం తమ పొలంలో పండిన 8 క్వింటాళ్ల పత్తి, ఆముదాల పంటలను గుడిసెలో నిల్వ చేసుకున్నారు. సోమవారం శ్రీనివాసుల భార్య లలితమ్మ కూతురు మల్లేశ్వరి ఊరికి వెళ్లారు. మంగళవారం శ్రీనివాసులు, కుమారుడు ఓబిలేసు మాత్రమే ఇంట్లో ఉన్నారు. ఉదయం శ్రీనివాసులు పొలంలో సాగు చేసిన మొక్కజొన్నకు నీరు కట్టేందుకు వెళ్లారు. గుడిసెలో కుమారుడు ఓబిలేషు ఒక్కరే ఉన్నారు. ఉదయం 8 గంటల సమయంలో గుడిసెలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాట్ షర్క్యూట్ కారణంగా విద్యుత్ వైర్ కు నిప్పురాసుకుంది. దీంతో నిప్పురవ్వలు పత్తి పంటపై పడటంతో మంటలు చెలరేగాయి. ఈ కారణంగా పత్తి, ఆముదాలు కాలి బూడిద ఆయ్యాయి దీంతో పాటు ఇంట్లో ఉన్న వంట సామాగ్రి, బట్టలు, నగదు డబ్బులు, తిండి గింజలు ఇతరత్రా సామాగ్రి కాలి బూడిదయ్యాయి. దాదాపు రూ.5లక్షల మేర పంట నష్టం వాటినట్లు బాధితుడు శ్రీనివాసులు తెలుపుతున్నారు. విషయం తెలుసుకున్న వీఆర్వో ఈశ్వరరెడ్డి సాయంత్రం కాలిపోయిన గుడిసెను పరిశీలించి ఎంతనష్టం జరిగిదని అంచనా వేసి నివేదిక తయారు చేసి ఉన్న తాధికారులకు పంపారు. అయితే కట బటలతో బజారున పట శ్రీనివాసుల కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామసులు కోరుతున్నారు.



విద్యుత్ షాట ర్యూట్ లో కాలిపోయిన గుడిసె,కాలిపోయిన గుడిసెను పరిశీలిస్తున్న వీఆర్వో

# ఆత్మకూరులో దొంగల హల్‌చల్

**– రూటు మారుస్తు వరుస చోరీలకు పాల్పడుతున్న దొంగలు**

**– లారీల నుంచి 1500 లీటర్ల డీజిల్ చోరి**

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** ఆత్మకూరు పట్టణంలో దొంగలు హల్‌చల్ చేస్తున్నారు. ఇప్పటి వరకు తాళం వేసిన ఇళ్ళను, పార్క్ చేసిన మోటర్‌సైకిళ్లు, బస్టాండ్ ప్రాంతాల్లో డబ్బులు, సెల్‌ఫోన్, ఎక్స్‌ఎల్ వాహనాల చోరీకి పాల్పడే వారు. ఈ కోణంలో పోలీసు అధికారులు దర్యాప్తు చేస్తు నిఘా కట్టుదిట్టం చేయడంతో దొంగలు రూటు మార్చి డీజిల్ దొంగతనానికి తెరలేపారు. వివరాల్లోకి వెళితే



బాధితులతో మాట్లాడుతున్న సిఐ రాము

ఆత్మకూరు పట్టణం లారీలు ఒక చోటు పార్కింగ్ చేయడంతో దొంగలు 1500 లీటర్ల డీజిల్‌ను దొంగతనం చేశారు. విషయం గమనించిన లారీ యజమానులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంటనే సంఘటన స్థలానికి చేరుకొన్న సిఐ పలు అంశాలను యజమానులను అడిగి తెలుసుకున్నారు. ఇన్ని రోజుల నుంచి ఎప్పుడు కూడా ఇలాంటి దొంగతనాలు జరగలేదని అన్నారు. లారీలన్ని ఒకే చోట పార్కింగ్‌చేయడం జరుగుతుందని ఉదయం చూసే సరికి ట్యాంకుల్లో డీజిల్ మాయమైందని సిఐకి ఫిర్యాదు చేశారు. స్పందించిన సిఐ రాము విచారణ చేపట్టి తగు న్యాయం చేస్తామన్నారు. లారీల వద్ద భద్రత ఏర్పాటు చేసుకోవాలని యజమానులకు సూచించారు.

# దివ్యాంగులకు నూతన వస్త్రాలు పంపిణీ



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో, నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం కార్యాలయంలో లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు బాబురావు కుమార్తె బహుళ శ్రీ, సాయికృష్ణ దంపతుల వివాహ వార్షికోత్సవ సందర్భంగా దివ్యాంగులకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ , సీనియర్ లయన్స్ క్లబ్ సభ్యులు డాక్టర్ గెలివి సహదేవుడు అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ పుట్టినరోజు, వివాహ వార్షికోత్సవం వంటి శుభ కార్యక్రమాలలో సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం అన్నారు. ఇది మంచి సత్సంప్రదాయమని,అందరూ అనుసరిస్తే పేదలకు మేలు జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలోలయన్స్‌క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు, కార్యదర్శి తాతిరెడ్డి భాస్కర రెడ్డి,కోశాధికారి అమిదేల జనార్ధన్,నూతన వస్త్రాల దాత బాబు రావు,బహుళ శ్రీ, సాయికృష్ణ దంపతులు, వారి కుమార్తె వ్యోమిక శర్మ,జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు రమణయ్య,చంద్రమోహన్,పోసిన సుబ్బారావు,కన్నయ్య, సందీప్, మేడం చంద్రశేఖర్,రామయ్య, దివ్యాంగ లబ్ధిదారులు పాల్గొన్నారు.

# బూత్‌స్థాయి అధికారుల సమావేశంలో పత్తికొండ ఆర్డీఓ

**కృష్ణగిరి,మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన కృష్ణగిరి గ్రామ సచివాలయంలో బూత్ స్థాయి అధికారుల సమావేశంలో పత్తికొండ ఆర్డీఓ భరత్‌నాయక్ పాల్గొని మాట్లాడారు. ఒకే ఓటు ఉండేలా తగిన చర్యలు తీసుకోవాల్సిందగా ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ జి.మోహన్‌కుమార్, తహసీల్దార్ ఎం. రాజేష్ ఇంకా పలువురు బూత్‌స్థాయి అధికారులు పాల్గొన్నారు.



# కంబాలపాడు ఎస్సీ హాస్టల్ పరిశీలన

**కృష్ణగిరి,మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని కంబాలపాడు ఎస్సీ హాస్టల్ ను మంగళవారం వసతి గృహాల డిప్యూటీ డైరెక్టర్ డి.రాధిక పరిశీలించారు. హాస్టల్‌లోని విద్యార్థులను మెనూ గురించి ఆమె అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# సబ్సిడీ పై వేరుశనగ విత్తనాలు పంపిణీ

**హొళగుంద,మేజర్‌న్యూస్ః** మండల పరధిలోని చిన్నహ్యాట,పెద్దహ్యాట,ఎల్లార్తి గ్రామాల రైతులకు మంగళవారం ఆలూరు ఏడిఏ చెంగలరాయుడు, మండల వ్యవసాయాధికారి ఆనంద్ లోకదళ్ సబ్సిడిపై వేరుశనగ విత్తనాలను పంపింణి చేశారు. జాతీయ ఆహార నూనెగింజల పథక(ఎన్‌ఎంఈఒ–0ఎస్)



విత్తనాల ప్యాకెట్లను రైతులకు అందిస్తున్న ఏడిఏ చెంగలరాయుడు,ఏఒ ఆనంద్ లోకదళ్

2025–26 వాల్యుచైన్ క్లస్టర్(విసిసి) క్రింద టిసిజిఎస్–1694 రకం వేరుశనగ విత్తనాలను కెవికె,బనవాసి ప్రధాన శాస్త్రవేత రాఘవేంద్ర చౌదరి ఏడిఎ,ఏఒ ఆధ్వర్యంలో విత్తనాలను రైతులకు పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు కెవికె,బనవాసి, లక్ష్మీనరసింహాస్వామి,ఎఫ్‌పిఒఎంఏసిఎస్ లిమిటెడ్ మద్దికెర వారు సంయుక్తంగా నిర్వహించి కొత్త వేరుశనగ వంగడాలను సబ్సిడిపై మా అద్వర్యంలో రైతులకు అందించడం జరగిందన్నారు. విత్తనాలను ఆయా గ్రామాల రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఒ విరుపాక్షి. విఏఏలు తిరుమల్లేశ్,పవన్,రైతులు పాల్గొన్నారు.

సూర్య

బుధవారం 10 డిసెంబరు 2025

# భక్తిశ్రద్ధలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు


పూజలందుకుంటున్న అమ్మవారు

**ఆదోని, మేజర్ న్యూస్ :** ఆదోని పట్టణంలోని గౌలిపేటలో వెలసిన శ్రీ ధనలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం అమ్మవారి 7వ వార్షికోత్సవం సందర్భంగా, దేవాలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించి అమ్మవారి విగ్రహాన్ని పూలతో ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. అనంతరం మఠం నుంచి నీటిని తీసుకొని డప్ వాయిద్యాలతో అమ్మవారికి గంగాభిషేకం, ఆకుపూజ, మహామంగళ హారతి వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయానికి విచ్చేసిన భక్తాదులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

## మల్యాల,తెగదొడ్డి రోడ్డు నిర్మాణానికి రూ.8.23 కోట్ల నిధులు మంజూరు

**కృష్ణగిరి,మేజర్‌న్యూస్ :** మల్యాల రైల్వేస్టేషన్ నుండి తెగదొడ్డి క్రాస్ రోడ్డు వరకు (కటారుకొండ ఫ్యామిన్ రోడ్డు)నిర్మాణానికి రూ. 8.23 కోట్ల నిధులు ప్రభుత్వం మంజూరు చేస్తూ అనుమతులు ఇచ్చిందని పత్తికొండ మార్కెట్ యార్డు ఛైర్మెన్ ఆలంకొండ ఎస్.కె.నబీ సాహెబ్,సీనియర్ నాయకులు కటారుకొండ మ(ద్రి)శ్రీరాములు తెలిపారు.అలాగే బోయబొంతిరాళ్ళ గ్రామం నుండి తుగ్గలి మండలంలోని బొందిమడుగుల గ్రామం వరకు రోడ్డు నిర్మాణానికి రూ. 1.32 కోట్ల నిధులను మంజూరు చేశారని తెలిపారు.కటారుకొండ ఫ్యామిన్ రోడ్డు కల్వర్టులు పూర్తిగా ధ్వంసం అయి నరకం చూపిస్తున్న రోడ్డును ఎమ్మెల్యే కె.యి శ్యాంబాబు పరిశీలించి నిధులను రాబట్టారని వారు తెలిపారు.కటారుకొండ ఫ్యామిన్ రోడ్డుతో పాటు బోయబొంతిరాళ్ళకు రోడ్డు సౌకర్యం కలుగుతుండడంతో కటారుకొండ ,బోయబొంతిరాళ్ళ సర్పంచులు నక్కి లెనిన్‌బాబు,జె.రవి మోహన్ హర్షం వ్యక్తం చేశారు. ఈ రోడ్ల అభివృద్ధి కోసం ప్రభుత్వం అనుమతులు ఇస్తూ నిధులను మంజూరు చేయడంతో ఎమ్మెల్యే కె.యి శ్యాంబాబుకు ప్రత్యేక ధన్యవాదాలను ఎస్.కె.నబీ సాహెబ్,మ(ద్రి)శ్రీరాములు ,యూ.గురుస్వామి,ఎస్.కె.రఫి సాహెబ్,నక్కిలెనిన్ బాబు,జె.రవి మోహన్ తెలిపారు.

# అన్నీ ఉన్నా అభివృద్ధి శూన్యం


శ్రీ సర్వనరసింహ స్వామి ఆలయం

**శిరివెళ్ల, మేజర్‌న్యూస్ :** నంద్యాల-గిద్దలూరు రహదారిలోని అభయారణ్యంలో వెలిసిన శ్రీ సర్వనరసింహ స్వామి ఆలయానికి అన్నీ ఉన్నా అభివృద్ధి శూన్యమైంది. తరతరాల మాన్యం ఉన్నప్పటికి ఆలయం అభివృద్ధికి నోచుకోలేదు. మొక్కుబడిగా స్వామి వారికి పూజలు చేయడమే తప్ప అభివృద్ధి చేయడం మరిచారని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మాన్యం భూములకు వేలం పాటలు నిర్వహిస్తున్నారు. ఆ భూములను కౌలుకు తీసుకుని డబ్బులు సంపాదించుకుంటున్నారే తప్ప ఆలయానికి అంత ఇంతో సొమ్ము చెల్లిస్తున్నారు. దీంతో ఆలయ అభివృద్ధి ప్రశ్నార్థకంగా మారింది. ప్రతి శనివారం జరిగే అభిషేకాలకు బయట ప్రాంతాల నుంచి భక్తులు వచ్చి దర్శనం చేసుకుని మొక్కులు తీర్చుకుంటారు. ఆలయానికి వచ్చే ఆదాయం ఏమవుతుందో ఎవరికి అంతు చిక్కడం లేదు. ఇప్పటికైనా మాన్యం భూములను సద్వినియోగం చేసుకుంటే ఆలయాన్ని మరింత అభివృద్ధి చేయవచ్చని భక్తులు కోరుతున్నారు.

## పడిపూజకు హాజరైన యువనేత కోట్ల రాఘవేంద్రారెడ్డి

**డోన్, మేజర్‌న్యూస్‌:** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఏనుగుమర్రి మోపూరి రామకృష్ణ స్వగృహం నందు మంగళవారం నిర్వహించిన అయ్యప్పస్వామి పడిపూజ కార్యక్రమానికి డోన్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ యువనేత కోట్ల రాఘవేంద్రారెడ్డి హజరైయ్యారు. ఈ సందర్భంగా స్వామి వారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. అదేవిధంగా గ్రామంలోని వివిధ సమస్యలపై నాయకులతో కలిసి చర్చించారు. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జ్ ఎద్దులదొడ్డి ప్రభాకర్‌రెడ్డి, మాజీ మార్కెట్‌యార్డు ఛైర్మన్ రాజా నారాయణ మూర్తి, టిడిపి మండల కన్వీనర్ మెట్టుపల్లె సుదర్శన్, ముస్లిం మైనారిటీ నాయకులు ఖాజాపీరా, ప్యాపిలి పట్టణ అధ్యక్షుడు కొంగనపల్లి మధు, జనరల్ సెక్రటరీ నడిగడ్డ నాగేంద్ర, ఏనుగుమర్రి రాము, ప్రిన్సిపాల్ మధుకుమార్, మాధవరం రాము, బాయిపల్లి సతీష్, పుల్లాసి దస్తగిరి, హుసేనాపురం చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.


అయ్యప్ప పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న కోట్ల రాఘవేంద్రారెడ్డి, టిడిపి నాయకులు

## బిసి హాస్టల్‌ను తనిఖీ చేసిన ఇన్‌ఛార్జ్ ఏఎస్‌డబ్ల్యూఓ

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** కోవెలకుంట్లలోని బిసి హాస్టల్‌ను ఇన్‌చార్జ్ ఏఎస్‌డబ్ల్యూఓ మునిరాజు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. విద్యార్థులకు సరైన భోజనం అందిస్తున్నారా వారికి తగిన వసతులు ఉన్నాయా లేదా అనే విషయంపై ఆయన తనిఖీ నిర్వహించారు. విద్యార్థులకు సంబంధించిన రిజిస్టర్‌ను పరిశీలించారు. మెనూ ప్రకారం ప్రతి విద్యార్థికి ఆహారం అందుతుందా లేదా అనే విషయాన్ని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు సక్రమంగా మెనూ అందించకపోతే చర్యలు తప్పవని ఏఎస్‌డబ్ల్యూఓ తెలిపారు.


విద్యార్థులతో భోజనం చేస్తున్న ఏఎస్‌డబ్ల్యూఓ మునిరాజు

# పొలాలకు విద్యుత్ సరఫరా లేదంటూ రైతుల ఆందోళన

- హైవేపై బైఠాయించి ఆందోళనకు దిగిన కరివేన గ్రామ రైతులు
- విద్యుత్ అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం శూన్యం
- సిఐ రాకతో సద్దుమనిగిన ఆందోళన

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** వేలక వేలు పెట్టుబడులు పెట్టి పంటలను సాగు చేస్తే విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో పొలాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయిందని, ఎన్ని సార్లు ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోవడంతో హైవేపై బైటాయించి రైతులు ఆందోళనకు దిగారు. మంగళవారం మండల పరిధిలోని కరివేన గ్రామానికి చెందిన రైతులు పంట పొలాలకు విద్యుత్ సరఫరా చేయడంలో విద్యుత్ శాఖ అధికారులు ఆందోళనకు చెందిన సంఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే కరివేన గ్రామానికి చెందిన రైతుల పొలాలకు గత నెల రోజుల నుంచి విద్యుత్ సరఫరా కావడం లేదని, పంటలకు నీళ్లు పెట్టుకోవాలంటే కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. ఈ విషయంపై విద్యుత్ శాఖ అధికారులకు ఎన్నో ఫిర్యాదు చేసిన పట్టించుకోవడ ం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదిగో అదిగో అంటూ విద్యుత్ శాఖ అధికారులు కాలయాపాన చేస్తు నిర్లక్ష్యం వహిస్తున్నారని, ఏమి చేయాలో తెలియని దిక్కుతోచని స్థితిలో ఆందోళను దిగకు తప్పడం లేదన్నారు. కళ్లెదుటే సాగునీరందక పంటలు ఎండిపోతుంటే దిక్కుతోచడం లేదని, విద్యుత్ సరఫరా చేయాలని అధికారులను కోరినా పట్టించుకోవడం, మాగోడ వినే నాథుడే లేకపోవడంతో ఆందోళనకు దిగామన్నారు. హైవేరై రైతులు బైటాయించడంతో రాకపోలకు తీవ్ర అంతరాయం ఏర్పడి ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయాయి. విషయం తెలుసుకున్న సిఐ రాము సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని కోరారు. రైతులు శాంతించాలని సమస్యను పరిష్కరించి విద్యుత్ సరఫరా పునరుద్ధరిస్తామని హామి ఇవ్వడంతో రైతులు ఆందోళనను విరమించారు.


హైవేపై ఆందోళన చేస్తున్న కరివేన గ్రామ రైతులతో మాట్లాడుతున్న సిఐ రాము

# మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయడం దుర్మార్గమైన చర్య


సమావేశంలో పాల్గొన్న పీపీ నాగిరెడ్డి, దేశం సుధాకర్‌రెడ్డిఐ, తదితరులు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి జగన్ ఆదేశాల మేరకు మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయడాన్ని వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్నారని పీపీపీ విధానాన్ని రద్దు చే యాలని కోరుతూ వైసీపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ పీపీ నాగిరెడ్డి, దేశం సుధాకర్‌రెడ్డి, రామలింగారెడ్డి, సాయినాథరెడ్డి, మహిళా విభాగం జనరల్ సెక్రటరీ డాక్టర్ శశికళారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మాబున్నీసా, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ పురుషోత్తంరెడ్డి, తదితరులు డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని కార్యాలయంలో మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ బుధవారం కోటి సంతకాల సేకరణ పత్రాలను స్వీకరించడం జరుగుతుందని అక్కడి నుంచి కేంద్ర కార్యాలయానికి ఈనెల 15వ తేదీన కోటి సంతకాల సేకరణ పత్రాలను అందజేయడం జరుగుతుందని తెలిపారు. 17న మాజీ సీఎం జగన్ నాయకత్వంలో వైసీపీ నేతలతో కలిసి రాష్ట్ర గవర్నర్‌కు కోటి సంతకాల సేకరణ పత్రాలతు అందజేసి మెడికల్ కళాశాలు ప్రైవేటీకరణ విధానాన్ని రద్దు చేయాలని ప్రజల తరపున వచ్చిన వ్యతిరేకతను తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. మెడికల్ కళాశాలలను పీపీపీ విధానం చేయడం ఎంతో అసంబద్ధమైన విషయంన్నారు.

# గర్భవతులు ముందు జాగ్రత్త చర్యలు పాటించాలి

-అళ్లగడ్డ ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డా ..సుజాత



**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** గర్భవతులు ముందు జాగ్రత్తలు పాటిస్తే సుఖప్రసవం ద్వారా తల్లీ బిడ్డ సురక్షితంగా ఉండవచ్చునని అళ్లగడ్డ ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డా.సుజాత సూచించారు. మంగళవారం ఆళ్లగడ్డ ప్రభుత్వాసుపత్రిలో ప్రధాన మంత్రి సంరక్షిత మాతృత్వ అభియాన్‌లో భాగంగా గర్భవతులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ గర్భవతిగా అయిన వెంటనే పేరు నమోదు చేసుకుంటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా నదుపాయాలు కల్పించ బడతాయన్నారు. తరుచూ వైద్యులకు సంప్రదిం చడం వల్ల ఇబ్బందికర ప్రసవం ఉన్నట్లయితే ప్రమాదం నుంచి బయటపడవచ్చన్నారు నెలకు ఒక సారి ఏర్పాటు చేసి శిబిరాల్లో పరీక్షలు నిర్వహిస్తారన్నారు ప్రతి నెల గర్భవతులకు అవసరమైన పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు.రక్తంకు సంబంధించి పరీక్షలు నిర్వహించి సూచనలు అందజేస్తామన్నారు. రక్తహీనత బీపీ వల్ల గర్భవతులు కాంపస్యంలో ఇబ్బంది పడే అవకాశం ఉందన్నారు. సరైన ఆహారం తీసుకోకపోవడం వల్లఅనారోగ్యనమున్యలరక్తంతక్కువగా ఉండే అవకాశముందన్నారు ఆహారంలోసరైన పోషకాలు లేకపోతే రక్తం తగ్గుతుందన్నారు. కొందరికి అవగాహన లేకపోవడం,మరికొందరు అవగాహన ఉన్నా పాటించకపోవడం వల్ల సమస్యలు ఉత్పన్నమవుతున్నాయన్నారు. ఐరన్, పోలిక్ యాసిడ్ పండ్లు, ఆకుకూరల్లో ఉంటుందన్నారు సీజన్‌కు అనుగుణంగా అందుబాటులో ఉన్న వండ్లను బాలింతలు అంటే ఉపయోగకరమన్నారు. కొన్ని వండ్లు తింటే ఏమో జరుగుతుందనే అపోహను విడనాడి అన్ని పండ్లు తినాలని సూచించారు. గర్భవతులు ఆరోగ్యంగా ఉండాలని అంగన్వాడీకేంద్రాల్లో రక్తం వృద్ధి చేసే పోషకవిలుకలు ఉన్న వాటిని అందిస్తున్నారన్నారు. మంచి ఆహారం తీసుకుని ఆరోగ్యంగా ఉండటం వల్ల గర్భవతులకు బ్లీడింగ్ తదితర నమస్యలు రావన్నారు. చిన్నవయసులో వివాహం చేయడం వల్ల వారు గర్భవతులైతే సమస్యలు వస్తాయన్నారు. కాన్పునకు మరో కాన్పునకు మూడు సంవత్సరాల సమయం ఉంటే సహజ కాన్పు అవుతుందన్నారు. కాన్పు సమయంలో గర్భవతులు కోల్పోయిన ఐరన్ తదితర వాటి పునర్నిర్మాణానికి పోషకాలు గల ఆహారం అవసరమన్నారు. కాన్పు తర్వాత బిడ్డకు మూడు నెలల నుంచి అవసరమైనా ఇంజెక్షన్లు వేయిం చాలన్నారు. గర్భకుతులకు ఇచ్చే పుస్తకంలో అన్ని వివరాలు ఉంటాయన్నారు వాటిని చదివి పాటించాలన్నారు. వుట్టిన బిడ్డ ఎదుగుదల ఎలా ఉన్నది ప్రతినెల తెలుసుకోవాలన్నారు.బిడ్డకు దగ్గు ఆయానం వస్తే ప్రథమ చికిత్స చేసుకుని అనుపత్రికి చేరుకునే వరకు రక్షించుకోవాలన్నారు ఐరన్ తో పాటు కాల్షియం ముఖ్యమన్నారు.కొల్షియం పాలు గుడ్డు ఆకుకూరల్లోఉంటుందనిసూచించారు. ఆకుకూరలు తినడం వల్ల ఐరన్, కాల్షియం, మెగ్నీషియం తదితరం ఉండడంతో బహుళ ప్రయోజనాలను గర్భతులు పొందవచ్చునన్నారు. ఇంటివద్దనే మెంతాకువంటి ఆకుకూరలను పెంచుకుని ఆరోగ్యాన్ని పొందవచ్చునని సుజాత సూచించారు. అనుపత్రిలో 70మంది గర్భిణీలకు హెచ్ బి,షుగర్, తదితర పరీక్షలు నిర్వహించారు. కాన్పు సమస్య అయ్యే గర్భిణీలను గుర్తించి వారికి ప్రత్యేక చికిత్సలు అందించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి రాజ్యలక్ష్మి గర్భవతులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# తల్లి ఆరోగ్యానికి పౌష్టికాహారం అవసరం - బి.సి ఇందిరమ్మ

**బనగానపల్లెమేజర్,న్యూస్‌:** తల్లి ఆరోగ్యానికి పౌష్టికాహారం అవసరమని బి.సి ఇందిరమ్మ అన్నారు. మంగళవారంనాడు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నందు గర్భిణీ స్త్రీలకు రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి సతీమణి బి.సి ఇందిరమ్మ పౌష్టికాహారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పౌష్టికాహారం గర్భిణీ బాలింతలకు శక్తినిస్తాయని వ్యాధి నిరోధకతను పెంచి మెదడు, కండరాలు, ఎముకల వంటి భాగాలను ఆరోగ్యంగా ఉంచుతాయని దీర్ఘకాలిక వ్యాధులను దరిచేరకుండా చేస్తాయని దీని వల్ల గర్భిణీలకు పుట్టబోయ బిడ్డకు ఎక్కువ బరువుతో ఆరోగ్యకరంగా జన్మిస్తారని తెలిపారు.


గర్భిణీస్త్రీలకు పౌష్టికాహారం అందజేస్తున్న దృశ్యం

# మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను విరమించుకోవాలి

**డోన్ వైయస్ఆర్‌సిపి నాయకులు**

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్‌:** ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని కూటమి ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని డోన్ ఎంపిపి రేగటి రాజశేఖర్‌రెడ్డి, జడ్పిటిసి బద్దల రాజ్‌కుమార్, నంద్యాల జిల్లా వైకాపా వాలంటరీ విభాగం అధ్యక్షులు పోస్టు ప్రసాద్, వైకాపా పట్టణ అధ్యక్షులు మల్లికార్జునరెడ్డిలు అన్నారు. మంగళవారం స్థానిక వైయస్ఆర్‌సిపి కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్ఆర్‌సిపి ప్రజా ఉద్యమం పేరుతో చేపట్టినకోటి సంతకాల సేకరణ కూటమి ప్రభుత్వం పట్ల ఉన్న ప్రజా వ్యతిరేకతకు నిదర్శనం అన్నారు. డోన్‌లో వైయస్ఆర్‌సిపి శ్రేణుల ఆధ్వర్యంలో నిర్వహించిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం విజయవంతం అయిందని తెలిపారు. సంతకాల సేకరణ చేపట్టిన


కార్యక్రమంలో మాట్లాడుతున్న వైయస్ఆర్‌సిపి నాయకులు

ప్రతులను వైయస్ఆర్‌సిపి ద్వారా గవర్నర్‌కు అందజేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జాకీర్ హుస్సేన్, వైకాపా నాయకులు రాజేంద్రనాథ్‌రెడ్డి, కురుకుంద హరి, కౌన్సిలర్ మహేశ్వరరెడ్డి, అధ్యాపకుడు చంద్ర పెయింటర్ వెంకటేష్, డీలర్ కృష్ణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గాలి మాటలు మానికొని రైతుల అభివృద్ధికి పాటుపడండి

**కర్నూలు స్పోర్ట్స్ మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం గాలి మాటలు మానుకొని రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని వైకాపా జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా పార్టీ కార్యాలయంలో వైఎస్ఆర్సిపి రైతు విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ భరత్ కుమార్, వైకాపా రాష్ట్ర నాయకుడు నరసింహులు యాదవ్ తో కలిసి ఆయన మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మోహన్ రెడ్డి మాట్లాడుతూ అమరావతి పెట్టుబడులు అంటూ సొల్లు చెప్పడం తప్ప ప్రభుత్వం రైతులను పట్టించుకోవడంలేదని అన్నారు. రైతులను




ఆదుకోమంటే కూటమి ప్రభుత్వం మాత్రం కహానీలు చెబుతూ కాలాన్ని నెట్టుకు వస్తుంది అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతులు ఎదుర్కొంటున్న సంక్షోభాన్ని అర్థం చేసుకొని వారికి అండగా నిలవకపోతే రానున్న రోజుల్లో మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. రైతులకు మేలు చేయకుండా చంద్రబాబు నాయుడు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు అన్నారు. కూటమి ప్రభుత్వం రైతన్న మీ కోసం కార్యక్రమం చేపట్టిందని, కానీ అది రైతన్న మీకు మోసం అని నిర్వహించాలి ఇతవు పలికారు. గత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఐదు సంవత్సరాల పాలనలో ఒక్క రైతు రోడ్డు ఎక్కారారాష్ట్రంలో క్రాఫ్ హాలిడే ప్రకటించే పరిస్థితి ఏర్పడింది అన్ని, టిడిపి పార్టీ నేతలు గ్రామాల్లో పర్యటిస్తే కొట్టే పరిస్థితి వచ్చేసిందన్నారు. తక్షణమే రైతాంగాన్ని ఆదుకోవాలని లేదంటే జాతీయ స్థాయిలో ఆంధ్రప్రదేశ్ రైతుల కోసం పోరాటం చేస్తామని హెచ్చరించారు.

# కోటి సంతకాలతోనైనా కూటమి ప్రభుత్వానికి కనువిప్పు కలగాలి

**పత్తికొండ, మేజర్ న్యూస్ :** మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వ్యతిరేకంగా చేపట్టిన కోటి సంతకాలతోనైనా కూటమి ప్రభుత్వానికి కనువిప్పు కలిగితే మంచిదని, లేకపోతే ప్రజాగ్రహాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక స్వగృహంలో విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేద ప్రజల ఆరోగ్యం, పేద విద్యార్థుల భవిష్యత్తుపై ఆటలాడుకోవడం చంద్రబాబు ఇప్పటికైనా మానుకోవాలని సూచించారు. పత్తికొండ నియోజకవర్గ వ్యాప్తంగా 62వేల మంది మెడికల్ కాలేజీలో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాలు చేశారని చెప్పారు. అన్ని మండలాల నుండి సేకరించిన కోటి సంతకాల ప్రతులను జిల్లా కేంద్రానికి తరలించినట్లు తెలిపారు. రూ.కోట్లు అప్పులు తెచ్చి అమరావతి పేరుతో దుర్వినియోగం చేస్తున్నారని ఘాటుగా విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఇలాగే మొండి వైఖరి అవలంభిస్తే వైఎస్సార్సిపి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం గవర్నర్‌ను కలిసి వారు


సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే

వినతిపత్రంఅందజేశారు. ఈకార్యక్రమంలో ఎంపిపి నారాయణదాసు, రాష్ట్ర కమిటీ నాయకులు మండల కన్వీనర్, ఎంపిపి, మాజీ సర్పంచ్ సోమశేఖర్, సర్పంచ్ రహిమాన్, వైసీపీ నాయకులు శ్రీరంగడు, బాబుల్‌రెడ్డి, బనగాని శ్రీనివాసులు కోలంట్ల, నాగరాజు, న్యాయవాది ఆచారి, భాస్కర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలవల్ల యువత జీవితాలు నాశనం కావద్దు

**-విశ్రాంత ప్రిన్సిపాల్ -శ్రీమతి పార్వతి**

**కర్నూలు కల్చరల్,మేజర్‌న్యూస్ :** విశ్వ హిందూ పరిషత్, మాతృ శక్తి ఆధ్వర్యంలో జరుగుతున్న "నషాముక్త అభియాన్" లో భాగంగా ఈ రోజు మధ్యాహ్నం 12:00 గం.లకు కెవిఆర్ కళాశాల సమావేశ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన సమావేశంలో విశ్రాంత ప్రిన్సిపల్ శ్రీమతి పార్వతి మాట్లాడుతూ భారతదేశం నేడు అత్యధికంగా యువశక్తి కలిగి ఉన్నదని కానీ ఆ యువత సరియైన దారిలో నడవకుండా వ్యసనాల బారిన పడి తమ జీవితాలను అందకారం చేసుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు, ఇంకా మాట్లాడుతూ గురువులు నేర్పిన విద్యను చక్కగా నేర్చుకొనే యువతకు ఏఐ టెక్నాలజీ ఆధారంగా ఎన్నో మరెన్నో అవకాశాలు ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకొని తమ జీవితాలను సరైన మార్గంలో పయనించిఉన్నత శిఖరాలకు చేరాలని, తద్వారా దేశాభివృద్ధికి తోడ్పడాలని, భారతదేశం "విశ్వ గురువు" గా నిలపడం కోసం నేటి యువత అహర్నిశలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్ శ్రీమతి సాహిత్య, విశ్వహిందూ







పరిషత్తు మాతృ శక్తి రాష్ట్ర కో కన్వీనర్ శ్రీమతి జంపాల రాధిక, విశ్వహిందూ పరిషత్ దుర్గా వాహిని రాష్ట్ర కన్వీనర్ శ్రీమతి పూరి లక్ష్మి, విశ్వహిందూ పరిషత్ విభాగ్ మాతృశక్తి కన్వీనర్ శ్రీమతి మాళిగి పావని మరియు150 మంది విద్యార్థినులు, పాల్గొన్నారు. అలాగే మధ్యాహ్నం మూడు గంటల నుండివాసవి మహిళా కళాశాలలో జరిగిన "నషాముక్త అభియాన్" కార్యక్రమంలో భాగంగా విశ్వ హిందూ పరిషత్ మాతృశక్తి విభాగ కన్వీనర్ శ్రీమతి మాళిగి పావని మాట్లాడుతూ నేడు విద్యార్థులుగా అత్యంత శ్రద్ధతో చదువును విజ్ఞానాన్ని సమర్థించాలని నేడు జనాభాలో సగం ఉన్న స్త్రీ లు ఇప్పటికే అన్ని విభాగాల్లో ప్రతిభను కనపరుస్తున్నారని ఇంకా చాలా విభాగాల్లో తమ ప్రతిభను కనపరచాల్సిన అవసరం ఉన్నదని ఇటువంటి సమయంలో మత్తు పదార్థాల జోలికి వెల్లి జీవితాలను నాశనం చేసుకోకూడదని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ విశ్వహిందూ పరిషత్తు రాష్ట్ర మాతృ శక్తి కన్వీనర్ శ్రీమతి గౌరీ, విశ్వహిందూ పరిషత్ రాఘవేంద్ర స్వామి ప్రకండ మాతృశక్తి కన్వీనర్ శ్రీమతి గూడూరు రాధ, 400 మంది విద్యార్థినులు పాల్గొన్నారు.



# గర్భవతులు పౌష్టికాహారం తీసుకోవాలి

**– వైద్యాధికారి డాక్టర్ వెంకట శివ**

**దొర్నిపాడుమేజర్,న్యూస్‌:** గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకోవాలని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డాక్టర్ కె. వెంకటశివ గర్భవతులకు సూచించారు. మంగళవారం మండల కేంద్రమైన దొర్నిపాడులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.


వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ కె. వెంకట శివ

ఈ సందర్భంగా గర్భవతులకు ప్రత్యేక గర్భస్థ పరీక్షలు హిమోగ్లోబిన్, రక్తపోటు, మధుమోహం పరీక్షలు నిర్వహించారు. రక్తం తక్కువ ఉన్న వారికి ఐరన్ సుక్రోజ్ ఇంజక్షన్‌లు అందించారు. అలాగే రక్తహీనత నివారణ గురించి ఆసుపత్రి ప్రసవాల ప్రాముఖ్యతను గురించి ఆరోగ్య విద్య ద్వార అవగాహన కల్పించారు. అలాగే రక్తహీనత నివారణ కొరకు ఉచితంగా చిక్కెలను గర్భవతులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భవతులు మంచి పౌష్టికాహారం తీసుకోవాలని వ్యక్తిగత పరిశుభ్రత తప్పకుండా పాటించాలని ఆయన సూచించారు. అనంతరం ఆశా డే సందర్భంగా ఆశా కార్యకర్తలతో మాట్లాడుతూ గ్రామాలలో జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు. రక్తపోటు మధుమోహం క్యాన్సర్‌లాంటి పరీక్షలు వాటి ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక వైద్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ జె. వెంకట శివ, డాక్టర్ రూహుల్లా ఖాన్, సిహెచ్‌ఒ రవికుమార్, సూపర్‌వైజర్ సాయికృప, ఆయుస్మాన్ ఆరోగ్య కేంద్రం పిహెచ్‌ఒలు భార్గవ్, సంధ్యారాణి, తేజశ్వి, హైమావతి, విమల, ఫార్మసిస్టు శేఖర్, స్టాఫ్ నర్స్ దానమ్మ, అన్ని గ్రామాల ఆశా కార్యకర్తలు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# పిల్లల కోసం ప్రత్యేక న్యాయ సేవలు

**:– పిల్లల స్నేహపూర్వక పథకంపై అవగాహన**

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** స్నేహపూర్వక వ్యవస్థను ప్రోత్సహించి పిల్లల కోసం ప్రత్యేక న్యాయ సేవలు అందచేయనున్నట్లు జిల్లా జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షుడు జి కబర్ధి అన్నారు. మంగళవారం నగరంలోని ఓల్డ్ కంట్రోల్ రూం దగ్గరున్న దామోదరం సంజీవయ్య స్మారక మున్సిప


మాట్లాడుతున్న జిల్లా జడ్జి కబర్ధి

ల్ కార్పొరేషన్ హైస్కూల్‌లో పిల్లల స్నేహపూర్వక పథకం 2024పై న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి లీలా వెంకట శేషాద్రి, ఎడ్యుకేషన్, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్, ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్, పంచాయతీ రాజ్, లేబర్, ఆరోగ్య శాఖ, వెల్ఫేర్ ఆఫ్ డిపార్ట్‌మెంట్ల ఏబుల్ ట్రాంజెండర్ అండ్ సీనియార్ సిటిజన్ వారి సమన్వయంతో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జడ్జి కబర్ధి మాట్లాడుతూ పిల్లల కోసం–పిల్లల స్నేహపూర్వక పథకం 2024 అనేది పిల్లలకు, ముఖ్యంగా వికలాంగుల పిల్లలకు న్యాయపరమైన సేవలు, హక్కులు నిపుణులైన న్యాయ నిపుణుల సహాయాన్ని పొందేలా ఏర్పాటు చేసిన పథకమన్నారు. ఇది వారికి అందుబాటులో ఉండి రక్షణ, గౌరవాన్ని అందిస్తుందన్నారు. డిస్టిక్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ శారద పిల్లలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ భాస్కర్, డిఈఓ శామ్యూల్ పాల్, డిప్యూటీ కమీషనర్ ఆఫ్ లేబర్ వెంకటేశ్వర్లు, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## వివాదస్పదంగా శ్రీకాళికాంబ చంద్రశేఖర స్వామి రూముల వేలాలు

**– నిబంధనలకు విరుద్ధంగా వేలంపాటలు**

**– ఈఓ లక్ష్మీనారాయణపై హిందూ భక్తుల ఆగ్రహం**



**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలోని గాంధీచౌక్ ప్రాంతంలో వెలసిన అతి పురాతన ఆలయం శ్రీకాళికాంబ చంద్రశేఖర స్వామి ఆలయానికి సంబంధించిన రూముల వేలం పాటలు వివాదస్పదంగా మారాయి. ఈఓ లక్ష్మీనారాయణ తన ఇష్టం వచ్చినట్లు వేలం పాటలో వ్యవహరించారని గుండా విజయ్‌కుమార్ హైకోర్టులో రిట్ పిటిసన్ మాండమస్ నెం. 14270/2024 కేసు వేశారు. వేలంపాటలు నిర్వహించే సమయంలో ప్రచురించిన పత్రాలలో గల నియమ నిబంధనలకు విరుద్ధంగా కొన్ని కార్యకలాపాలు నిర్వహించారని ఆరోపించారు. 30/1987 దేవాదాయ ధర్మాదాయ శాఖ చట్టం ప్రకారం విధి విధానాలు అక్కడ అమలుపరచలేదని ఒక ప్రకటనలో ఆరోపించారు. ఈ దేవస్థానం వద్ద 4 రూములు వరుసగా ఉన్నాయని వేలం పాటల్లో వ్యత్యాసాలు ఉన్నాయని తెలిపారు. దీనికి కారణం శ్రీకాళీమాత సేవా సమాజం అధ్యక్షుడు ఈయనే పాలకమండలి సభ్యులు. ఈ సేవా సమాజం 15 ఏళ్ళ నుంచి దేవస్థానంలో తిష్ట వేసుకుని కూర్చుని ఈ దేవస్థానం అభివృద్ధి చేస్తామని చెబుతూ ప్రజల వద్ద నుంచి సుమారుగా రూ. 2కోట్లు వసూలు చేశారని, ఈఓ లక్ష్మీనారాయణకు కూడా తెలుసని ఈవిషయం గురించి లోపాయికారి ఒప్పందాలు కూడా చేసుకున్నారని పేర్కొన్నారు. ఈఓ, కాళీమాత సేవా సమాజం వారు ఇరువురు కలిసి ఈ దేవస్థానంపైన గల కల్యాణ మండపంలో వివాహ వేడుకలు, ఇతర వేడుకలు జరగకుండా అన్నదానమని చెబుతూ ఈ దేవస్థానానికి వచ్చే ఆదాయాన్ని గండికొడుతున్నారన్నారని పలు హిందూ భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తూ ఆరోపిస్తున్నారు. నంద్యాల జిల్లా కలెక్టర్, దేవాదాయ ధర్మాదాయ శాఖ, అసిస్టెంట్ కమిషనర్, రీజనల్ జాయింట్ కమిషనర్, దేవాదాయ దర్మాదాయ శాఖ కమిషనర్‌లు విజిలెన్స్ విచారణ చేయించి దేవస్థానం అభివృద్ధికి పాటుపడాలని హిందూ భక్తులు కోరుతున్నారు. గతంలో కూడా ఈదేవాలయంలో అనేక అక్రమాలు జరిగి రచ్చకెక్కినా అధికారుల తీరు, మరికొంత మంది తీరు మారడం లేదని పేర్కొన్నారు.

సూర్య



APPSC,TGPSC, DSC, SSC, RRB, POLICE and Other Competitive Exams

# కరెంట్ అఫైర్స్

- అక్టోబరు 2025లో 10వ జాతీయ స్థాయి కాలుష్య ప్రతిస్పందన వ్యాయామం ఎక్కడ జరిగింది?
  **- అక్టోబరు 05,06 తేదీలలో చెన్నైలో**
- సాక్షమ్ కౌంటర్ మానవ రహిత వైమానిక వ్యవస్థను ఏ సంస్థ అభివృద్ధి చేసింది?
  **- భారత ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్**
- భారతదేశంలో ప్రతి సంవత్సరం ఏ రోజున జాతీయ తపాలా దినోత్సవాన్ని జరుపుకుంటారు?
  **-అక్టోబరు 10న(1854లో లార్డ్ డల్హౌసి స్థాపించారు)**
- " I am Giorgia - MyRoots, MyPrinciples" ఏ దేశ ప్రధాని ఆత్మకథ? అలాగే దీనికి ముందు మాట ఏ దేశ ప్రధాని రాసారు?
  **-ఇటలీ ప్రధాన మంత్రి జార్జియా మెలోనీ. దీనికి భారత ప్రధాని నరేంద్రమోడి ముందుమాట రాసారు.**
- ఏ అంతర్జాతీయ సంస్థ భారతదేశంలో తొలిసారిగా చైల్డ్ ప్రొటెక్షన్ ఇన్నోవేషన్ ఫండ్ అనే ప్రత్యేక నిధిని ప్రారంభించింది?
  **- యునిసెఫ్**
- దక్షిణ భారతదేశంలోనూ మరియు తెలంగాణాలోను మొదటి పూర్తి స్థాయి సౌరశక్తి గ్రామంగా గుర్తింపు పొందినది ఏది?
  **- కొండారెడ్డిపల్లి (నాగర్ కర్నూల్)**
- భారత ప్రధాని నరేంద్ర మోడి నిజ జీవితం పై మేరా దేష్ పెహెలే సంగీత ప్రదర్శన ఎక్కడ నిర్వహించబడినది?
  **- హైదరాబాద్**
- హెచ్ 125 సౌర హెలికాప్టర్ల తయారీ కేంద్రాన్ని ఎక్కడ ఏర్పాటు చేయనున్నట్లు ఎయిర్ బస్ 2025 అక్టోబరు 01న ప్రకటించింది?
  **- కర్ణాటకలోని కోలారు జిల్లా వెమగల్ లో**
- ప్రపంచ పారా అథ్లెటిక్స్‌లో భారత అథ్లెట్లు నిషాద్, సిమ్రన్ శర్మ పసిడి పతకాలు సొంతం చేసుకున్నారు. నిషార్ కుమార్ ఏ రాష్ట్రానికి చెందిన వాడు?
  **- ఉత్తరప్రదేశ్ (2.14 మీ. జంప్‌తో అగ్రస్థానంలో) 2020, 2024 పారా ఒలంపిక్స్‌లో కాంస్యం గెలిచాడు.**
- దీపావళిని స్టేట్ హాలిడేగా ప్రకటించిన 3వ అమెరికా రాష్ట్రంగా కాలిఫోర్నియా నిలిచింది. అయితే మొదటి రెండు ఏవి?
  **- పెన్సిల్వేనియా, కనెక్టికట్**
- సముద్ర రక్షణ గురించి అవగాహన పెంచడానికి ప్రపంచంలో మొట్టమొదటి ప్రత్యక్ష నీటి అడుగున ఇంటర్వ్యూ ను ఏ ద్వీప దేశం నిర్వహించినది?
  **- పలావ్**
- శత్రు దేశాల డ్రోన్‌ల ముప్పు నుండి దేశ సరిహద్దులను రక్షించుటకు ప్రవేశపెట్టిన స్వదేశీ యాంటి డ్రోన్ అడ్ సిస్టమ్ Saksham ను ఏ సంస్థ అభివృద్ధి చేసింది?
  **- భారత ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్**
- నెసోలింక్స్ బనా బిటనె అనే కొత్త కందిరీగ జాతి ఏ రాష్ట్రాలలో కనుగొనబడింది?
  **- పశ్చిమ బెంగాల్**
- స్థిరమైన పర్యాటక అభివృద్ధి మరియు వారసత్వ పరిరక్షణ చర్యలకు గాను ఏ రాష్ట్ర పర్యాటక శాఖ ప్రతిష్టాత్మక గ్లోబల్ టూరిజం అవార్డు 2025 ను గెల్చుకుంది?
  **- ఆంధ్రప్రదేశ్**
- సాంప్రదాయ వ్యవసాయ పద్ధతులను పరిరక్షించి నందుకు మైసూర్‌కి చెందిన ఏ ప్రజా ఉద్యమానికి 31వ డాక్టర్ ఎమ్.ఎస్. స్వామినాథన్ అవార్డు లభించింది?
  **- సహజ సమృధ**
- మహిళలకు, ఆడపిల్లలకు భద్రత కల్పించే లక్ష్యంతో 'మిషన్ శక్తి 5.0' ప్రోగ్రాంను ఏ రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించింది?
  **- ఉత్తరప్రదేశ్**
- ఇటీవల పదవీ విరమణ చేసిన ఆసియాలో మొదటి మహిళా లోకో పైలెట్ ఎవరు?
  **- సురేఖ యాదవ్ (1989లో లోకో పైలెట్‌గా చేసారు. 2023లో వందే భారత్ ఎక్స్‌ప్రెస్ నడిపారు)**
- అంతర్జాతీయ సైబర్ ఆధారిత ఆర్థిక నేరాలను లక్ష్యంగా చేసుకొని ఇంటర్‌పోల్ నేతృత్వంలో నిర్వహించబడిన ఆపరేషన్ పేరేంటి?
  **- ఆపరేషన్ హైచీ-6** (Operation HAECHI VI)
- భారతదేశంలో మొదటి మురికివాడ రహిత నగరంగా ఇటీవల ఏది నిలిచింది?
  **- ఛండీగడ్**
- ఎబోవ్ & బియాండ్ - ఎక్స్‌ప్లోరింగ్ ద అమేజింగ్ వరల్డ్ ఆఫ్ ఏవియేషన్ పుస్తక రచయిత ఎవరు?
  **-శివకుమార్ మోహంకా**
- ప్రతి ఏడాది అక్టోబరు 10న జాతీయ పోస్టల్ దినోత్సవంగా నిర్వహిస్తారు. అలాగే ఇదే రోజు ప్రపంచ మానసిక ఆరోగ్యపు రోజుగా కూడా నిర్వహిస్తారు. ఈ ఏడాది ఇతివృత్తం ఏమిటి?
  **- యాక్సెస్ టు సర్వీసెస్ - మెంటల్ హెల్త్ ఇన్ క్యాటస్ట్రోఫిస్ & ఎమర్జెన్సీస్**
- ప్రపంచ జంతు సంక్షేమ రోజుగా అలాగే జంతు ప్రేమికుల దినోత్సవంగా కూడా నిర్వహిస్తారు. అది ఏ రోజు?
  **- అక్టోబరు 04**
- ప్రపంచంలోనే అత్యంత ఎత్తులో రహదారిని భారత్‌కు చెందిన బోర్డర్స్ రోడ్ ఆర్గనైజేషన్ నిర్మించింది. ఇది ఎక్కడ ఉంది? అలాగే ఇది ఎంత ఎత్తులో ఉంది?
  **- హిమాంక్ ప్రాజెక్టులో భాగంగా లధఖ్‌లో సముద్ర మట్టానికి 19,400 అడుగుల ఎత్తులో ఉంది.**
- హింస, దుర్వినియోగం మరియు దోపిడి నుండి పిల్లలను రక్షించడానికి ఏ దేశం మొట్టమొదటి జాతీయ బాలల భద్రతా విధానాన్ని ప్రారంభించింది?
  **- ఫిజీ**
- ఇండియా మొబైల్ కాంగ్రెస్‌ను న్యూఢిల్లీలో ఎపుడు నిర్వహించారు? థీమ్ ఏమిటి?
  **- అక్టోబర్ 8, ఇన్నోవేట్ టు ట్రాన్స్‌ఫామ్**
- పిఎమ్ ధన్ ధాన్య కృషి యోజన పథకానికి దేశవ్యాప్తంగా 100 జిల్లాలను ఎంపిక చేసారు. అయితే తెలంగాణ నుండి ఎన్ని జిల్లాలు ఎంపికయ్యాయి?
  **4 (జనగామ, గద్వాల, నాగర్‌కర్నూల్, నారాయణ పేట)** (తక్కువ వ్యవసాయ ఉత్పాదకత కల్గిన జిల్లాలో ఎక్కువ ఉత్పాదకత సాధించడం. రానున్న 6 ఏళ్ళలో దీనికి 24 వేల కోట్లు వెచ్చిస్తారు).
- మానవ ముఖంతో చెక్కబడిన 12000 సంవత్సరాల నాటి పురాతన టి- ఆకారపు స్తంభాన్ని పురావస్తు శాస్త్రవేత్తలు ఏ దేశంలో కనుగొన్నారు?
  **- తుర్కియే**
- టొబాకో ఫ్రీ యూత్ కాంపైన్ 3.0ను ఏ మంత్రిత్వశాఖలు సంయుక్తంగా ప్రారంభించాయి?
  **- మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్ & మినిస్ట్రీ ఆఫ్ హెల్త్ & ఫ్యామిలీ వెల్ఫేర్**
- కోల్ ఇండియా లిమిటెడ్ అనుబంధ సంస్థ అయిన సౌత్ ఈస్టర్న్ కోల్ ఫీల్డ్ లిమిటెడ్ తన కొత్త కేంద్ర స్టోర్‌ను ఎక్కడ ప్రారంభించింది?
  **- ఛత్తీస్‌ఘడ్‌లోని కోర్బాలో (మహిళలే నిర్వహిస్తారు)**
- భారతదేశపు మొట్టమొదటి మెంటల్ హెల్త్ అంబాసిడర్‌గా ఎవరు నియమితులయ్యారు?
  **- దీపికా పదుకొనే**








- ఇటీవల ప్రతిష్టాత్మక ఇంటర్నేషనల్ సోషల్ సెక్యూరిటీ అవార్డును ఏ దేశం గెల్చుకుంది?
  **- భారత్**
  భారత్‌లో 2015లో 19% మంది ప్రజలకు ఉన్న సామాజిక భద్రత 2025 నాటికి 64.3%కి చేరింది
- నాట్పోల్‌రెక్స్-ఎక్స్ పేరుతో భారత తీర రక్షక దళం విన్యాసాన్ని ఎక్కడ అక్టోబరు 05,06 తేదీలలో కొనసాగింది?
  **- తమిళనాడులోని చెన్నైలో**
- రాజీవ్ గాంధీ సద్భావన అవార్డు 2025 ఇటీవల ఎవరికి వచ్చింది?
  **- సల్మాన్ ఖుర్షీద్**
- అంతర్జాతీయ అణుశక్తి సంస్థ (ఐఎఇఎ) 181వ సభ్య దేశంగా చేరిన దేశం ఏది?
  **- మాల్దీవులు**
- అక్టోబరు 2025లో విశాఖ పట్నం ఓడరేవులో ప్రవేశపెట్టబడిన భారతదేశపు మొట్టమొదటి వెరీ లార్జ్ గ్యాస్ క్యారియర్ పేరేంటి?
  **- శివాలిక్**
- జాతీయ వ్యవసాయ ఈ-మార్కెట్‌ను భారత ప్రభుత్వం విస్తరించింది. కొత్తగా 9 వస్తువులను ఈ మార్కెటింగ్ పరిధిలోకి తేవడంతో వీటి సంఖ్య 247కి చేరింది. అయితే ఈ-నామ్‌ను ఎప్పుడు ప్రభుత్వం ప్రారంభించింది?
  **- 2016 ఏప్రిల్ 14**
- న్యూఢిల్లీలో జరిగిన 2025 158ఎఫ్ జూనియర్ ప్రపంచకప్‌లో పతకాల పట్టికలో అగ్రస్థానంలో నిలిచిన దేశం ఏది?
  **- భారత్**
- నార్వేలో జరిగిన ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో మహిళల 48 కిలోల విభాగంలో భారత వెయిట్‌లిఫ్టర్ మీరాభాయి చాను ఏ పతకం గెల్చింది?
  **- వెండి**
- మహాత్మాగాంధీ సేవా పురస్కారానికి ఇటీవల ఎంపికైన వారు ఎవరు?
  **- రామచంద్ర గుహ**
- ఇటీవల ఏ దేశంలో భారత యుపిఐ చెల్లింపు వ్యవస్థ ప్రవేశపెట్టారు?
  **- ఖతర్** (ఇది 8వ దేశం) 1) యుఎఇ, 2) సింగపూర్ 3) భూటాన్, 4) నేపాల్, 5) శ్రీలంక, 6) ఫ్రాన్స్, 7) మాల్దీవులు
- వారసత్వ పరిరక్షణను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అనుసంధానించడానికి ఒడిశా ప్రభుత్వం పూరీ జగన్నాథ ఆలయ రికార్డులను భద్రపరచడానికి ఏర్పాటు చేసిన డిజిటల్ లైబ్రరీ పేరు ఏమిటి?
  **- జ్ఞాన యజ్ఞ మండపం**
- భారతదేశపు మొట్టమొదటి జంతు జనన నియంత్రణ (ఎబిసి) శిక్షణ కేంద్రాన్ని ఏ నగరంలో ప్రారంభించారు?
  **- లక్నో**
- ప్రపంచంలో బలమైన ఆర్థిక వ్యవస్థలో ఒకటైన జపాన్ ఆ దేశపు ప్రధానిగా మొట్టమొదటిసారి ఓ మహిళను ఎన్నుకునేందుకు చర్యలు చేపట్టింది. ఆ మహిళ ఎవరు?
  **- గునై తకాయిచి**
- అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి వెళ్ళొచ్చిన తొలి భారతీయుడుగా గుర్తింపు పొందిన శుభాంశు శుక్లాను కేంద్ర విద్యాశాఖ ఏ కార్యక్రమానికి బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించింది?
  **- వికసిత్ భారత్ బిల్డ్‌థాన్ 2025**
- భారతదేశంలో మొదటి బాల్య వివాహ రహిత జిల్లాగా అవతరించిన బలోడ్ ఏ రాష్ట్రంలో ఉంది?
  **- ఛత్తీస్‌గడ్**
- సహకార రంగంలో దేశ తొలి సిబిజీ (కంప్రెస్డ్ బయో గ్యాస్) ప్లాంట్ ఎక్కడ ఏర్పాటు చేసారు?
  **- మహారాష్ట్రలోని అహల్యనగర్ జిల్లాలోని కొపర్గావ్‌లో**

**నోబెల్ ప్రైజ్ విజేతలు 2025**

- వైద్యం - మెరి ఇబ్రంకో ఫ్రెడ్ రామ్స్‌డెల్-అమెరికా, షిమోన్ సకగుచి (జపాన్) మానవ రోగ నిరోధక వ్యవస్థ పనితీరుపై.
- భౌతిక శాస్త్రం - జాన్ క్లార్క్, మిషెల్ డెకోరెట్ జాన్ ఎమ్ మార్టినిస్ (అమెరికా), పబ్ అటామిక్ టన్నెలింగ్.
- రసాయన శాస్త్రం - సుసుము కిటగవా (జపాన్), రిచర్డ్ రాబ్సన్ (ఆస్ట్రేలియా), ఒమర్ ఎమ్ యాగి (అమెరికా) మెటల్ ఆర్గానిక్ ఫ్రేమ్ వర్క్
- సాహిత్యం - లాస్లో క్రస్న హొార్కయి (హంగేరి), 2005లో మ్యాన్ బుకర్ ఇంటర్నేషనల్ ప్రైజ్, 2019లో నేషనల్ బుక్ అవార్డు
- శాంతి - మరియా కోరినా మచాడో (వెనుజులా) ప్రజాస్వామ్య హక్కుల పోరాటానికి.
- అర్థశాస్త్రం - జోయెల్ మోకిర్ (నెదర్లాండ్స్), ఫిలిప్ అఘియాన్ (ఫ్రాన్స్), పీటర్ హొవిట్ (కెనడా) (క్రియేటివ్ డిస్ట్రక్షన్)
- తల్లి నుండి బిడ్డకు హెచ్ఐవి, సిఫిలిస్, హెపటైటిస్-బి రోగాల కట్టడిని ఇటీవల ఏ దేశం సాధించింది?
  మాల్దీవులు (ఈ ఘనత సాధించిన ప్రపంచపు తొలి దేశం)

# బాల్య వివాహాల నివారణకై అవగాహన కల్పించాలి.. సిడిపిఓ

**మిడుతూరు,మేజర్ న్యూస్:** మండల కేంద్రం లోని కస్తూర్బా బాలికల విద్యాలయంలో బాల్యవివాహాలపై విద్యార్థులకు మరియు తల్లిదండ్రులకు అంగన్వాడీల ఆధ్వర్యంలో బాల్యవివాహాల నివారణకు 100 రోజుల సందర్భంగాపిల్లలకుఅవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిడిపిఓ మంగవల్లి మరియు చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ శ్రీనివాస్ హాజరయ్యారు .బాల్య వివాహాల నివారణకు ప్రతి ఒక్కరికి సంపూర్ణ అవగాహన కల్పించాలని సీడిపిఓ మంగవల్లి అన్నారు. మంగళవారం కేవీబీవీ స్కూల్ విద్యార్థినీలకు బాలల హక్కుల పరిరక్షణ, మరియు బాల్య వివాహాల వల్ల



కస్తూర్బా బాలికల విద్యాలయంలో బాల్య వివాహాలపై అవగాహన

కలిగే నష్టాలపై పిల్లల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ మాట్లాడుతూ.. అమ్మాయిలు 18 సంవత్సరాలు వచ్చాక మాత్రమే వివాహం చేసుకోవాలన్నారు. చిన్న వయస్సులో వివాహాలు చేయడం వల్ల వారికి పుట్టే పిల్లల్లో జన్యు పరమైన సమస్యలు ఉత్పన్నమౌతాయన్నారు. బాలికలకు యుక్త వయస్సు వచ్చిన వెంటనే వివాహాలు చేసి తల్లిదండ్రులు చేతులు దులుపుకుంటున్నట్లు తెలిపారు.అలా చేయడం వల్ల భవిష్యత్‌లో వారు అనేక కుటుంబ సమస్యలతో పాటు ఆరోగ్య, మాన ఓసిక సమస్యలను ఎదుర్కొంటారన్నారు. బాల్య వివాహాలు అరికట్టేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. అవిధంగా చుట్టుపక్కల వారికి అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ పైజున్నిష,సూపర్‌వైజర్ వరలక్ష్మి వేమారెడ్డి రేణుక అంగన్‌వాడీ టీచర్లు కస్తూరిబా స్కూల్ ఉపాధ్యాయినీలు వైద్య బృందం తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఎస్.ఎఫ్.ఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**ఆళ్లగడ్డ మేజర్ న్యూస్ :** భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్.ఎఫ్.ఐ) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు మంగళవారం పోస్టర్ విడుదల చేశారు. ఈసందర్భంగా (ఎస్.ఎఫ్.ఐ) అధ్యక్షులు అజయ్, కార్యదర్శి లతీఫ్, సహాయ కార్యదర్శి రామ్ చరణ్ లు మాట్లాడుతూఈ నెల 12,13,14 తేదీలలో తిరుపతిలో జరిగే రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి విద్యారంగాన్ని సరిగ్గా పట్టించుకోవడం లేదని, స్త్రీ శక్తి పథకం పెట్టి బస్సుల సంఖ్య పెంచలేదని దీనివలన విద్యార్థులు కాలేజీలకు వెళ్ళేటప్పుడు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, విద్యార్థులకు బస్సులు సరిపోవడం లేదని విమర్శించారు. నూతన విద్యావిధానం వల్ల విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని కావున తక్షణమే నూతన విద్యావిధానాన్ని రద్దుచేయాలని, రాష్ట్రంలో జీ.ఓ నంబర్ 77 ను రద్దు చేసి పీజీ విద్యార్థులకు కూడా ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని అమలు చెయ్యాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో చాలా మంది విద్యార్థులు పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ పడక ఇబ్బందులు పడుతున్నారన్నారు. అన్ని సమస్యల పరిష్కారం కోసం భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్.ఎఫ్.ఐ) నిరంతరం పోరాడుతుందన్నారు. తిరుపతి



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న దృశ్యం

లో జరిగే రాష్ట్ర మహాసభలను విద్యార్థులు జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ మండల్ కమిటీ సభ్యులు, ప్రేమ్, మధు, లోకిత్, మనోజ్, ఆఫ్రిద్, ఠాగూర్, వసీం, సునీల్, సుధీర్, దస్తగిరి, రఘు, పాల్గొన్నారు.

# పరిశ్రమల ఏర్పాటు - స్వయం ఉపాధిపై అవగాహన సదస్సు

**- విద్యార్థి దశలోనే పారిశ్రామిక రంగంపై అవగాహన ఉండాలి**

**- ఎంఎస్ఎంఈ అసిస్టెంట్ డైరెక్టర్ వీరయ్య**

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** విద్యార్థి దశలోనే పారిశ్రామిక రంగంపై అవగాహన కలిగి ఉండాలని ఎంఎస్ఎంఈ అసిస్టెంట్ డైరెక్టర్ డి వీరయ్య అన్నారు. మంగళవారం స్థానిక రామకృష్ణా డిగ్రీ కళాశాలలో విద్యా సంస్థల చైర్మన్ రామకృష్ణారెడ్డి అధ్యక్షతన పరిశ్రమల ఏర్పాటు - స్వయం ఉపాధిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఎస్ఎంఈ అసిస్టెంట్ డైరెక్టర్ వీరయ్య పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ డిగ్రీ చదువు





మాట్లాడుతున్న అసిస్టెంట్ డైరెక్టర్ వీరయ్య

పూర్తైన తర్వాత సొంతంగా పరిశ్రమలు పెట్టే స్థాయికి ఎదగాలన్నారు. ఇందుకు ఎంఎస్ఎంఈ, జిల్లా పరిశ్రమల శాఖ సహకారం ఇస్తుందని అన్నారు. ఈ అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవవాలని అన్నారు. అనంతరం జిల్లా పరిశ్రమల కేంద్రం అధికారి, జనరల్ మేనేజర్ ఎస్ఎం భాష వివిధ స్కీమ్స్‌ల గురించి వివరించారు. ఎంచుకున్న పరిశ్రమల ఏర్పాటుకు డీఐసీని సంప్రదిస్తే పీఎంఈజీపీ ద్వారా రాయితీ రుణాలు పొందవచ్చునని చెప్పారు. రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువు కొనే దశలోనే ఏదో ఒక చ్ని ఉద్యోగాలతో సరిపెట్టుకోకుండా స్వయం ఉపాధితో ముందుకు సాగుతూ తమ కాళ్ళపై నిలబడడటమే కాకుండా నలుగురికి ఉపాధి కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సుబ్బయ్య, ఏపీ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ జిల్లా మేనేజర్ శ్రీకాంత్‌రెడ్డి, ప్రకృతి మిల్లెట్స్ కంపెనీ అధినేత హరినాథ్, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# పంటల అవశేషాలను పొలంలో కాల్చవద్దు

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** సాగు చేసే పొలాలలో తాము పండించిన పంటల అవశేషాలను కాల్చరాదని వాటిని పొలంలో కలియదున్నాలని ఏడీవో మహమ్మద్ ఖాద్రీ, ఏవో హేమలత రైతులకు సూచించారు. మంగళవారం మండలపరిధిలోని తిప్పనూరు గ్రామం లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భం గా రైతులు సాగు చేసుకున్న పలు పంటలను వారు పరిశీలించారు. అనంతరం రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పండించిన పంటలను పొలంలో కాల్చడం వల్ల వాతవరణంలోకి కార్బన్ డైఆక్సయిడ్, మీథేన్, నైట్రైట్ ఆక్సియిడ్ కలసి వాతవరణ కాలుష్యం పెరిగి వేడి పెరుగుతుందన్నారు. మొక్క జొన్న పంటలో జింక్ లోపం కనిపిస్తుందని కావున ప్రతి మూడు వంట సాగు అనంతరం ఎకరంకు 20 కేజిల జింక స్లేఫేట్ను పొలంలో చల్లుకోవాలన్నారు. కత్తెర పురుగునివారణకు ఎమామెక్టిన్ బెంజోయేట్ 0.3 మిల్లీ



మొక్కజొన్న పంటను పరిశీలిస్తున్న ఏడీఏ, ఏవో

గ్రాములు ను ఒక లీటర్నేటిలో కలుపుకొని పిచికారి చేయాన్నారు. వేరుశనగకు తిక్కఆకుపచ్చ తెగులుకు హేక్సాకోనాజోల్ 2 మిల్లీ లీటర్లును ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. అలాగే పలు పంటల రోగాలకు మందులను సూచించారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ సిబ్బంది పులిరాజు, అరుణ, తస్లీమా, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# యాగంటి ఆలయ అభివృద్ధికి విరాళం

**బనగానపల్లెరూరల్‌మేజర్,న్యూస్:**

యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి ఆలయ అభివృద్ధి కొరకు తనుకు వాస్తవ్యులు ఎన్. రామకృష్ణమూర్తి రూ.10116 విరాళాన్ని ఆలయ అభివృద్ధి కోసం అందించారు. ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో సత్కరించి తీర్థప్రసాదాలను అందజేశారు.



## బిజెపి ఓబిసి మోర్చా రాయలసీమ జోనల్-4 ఇంఛార్జీగా బంగారయ్య నియామకం



బంగారయ్య

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ ఓబిసి మోర్చా రాయలసీమ జోనల్-4 ఇంచార్జీగా మంత్రాలయం మండలం రచ్చుమర్రి గ్రామానికి చెందిన మేకల బంగారయ్యను నియమించినట్లు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ పేర్కొన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ, బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. మంత్రాలయం మండలం ప్రధాన కార్యదర్శిగా మంత్రాలయం అసెంబ్లీ కో-కన్వీనర్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్‌గా రెండు సంవత్సరాలు, ఒంగోలు జిల్లా చీరాల అసెంబ్లీ, విస్తారక్‌గా పనిచేయడం జరిగింది. నన్ను ఈరోజు భారతీయ జనతాపార్టీ ఓబిసి మోర్చా రాయలసీమ (కర్నూలు, అనంతపురం, అన్నమయ్య, కడప, చిత్తూరు, తిరుపతి) జిల్లాకు ఇంచార్జీగా నియమించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ, రాష్ట్ర ఆర్గనైజింగ్ జనరల్ సెక్రటరీ మధు, అధ్యక్షులు గోపి శ్రీనివాస్, ఆదోని ఎమ్మెల్యే పార్థసారధి, కునిగిరి నీలకంఠ, కర్నూలు జిల్లా అధ్యక్షులు రామకృష్ణ, పరోక్షంగా సహకరించిన బిజెపి, ఓబిసి నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## ఈ నెల 13 ,14 తేదీలలో నంద్యాల జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు

**-నంద్యాల జిల్లా క్రీడాభారతి ఆధ్వర్యంలో**

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్ :** ఈ నెల 13,14 తేదీలలో నంద్యాల జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలుపట్టణంలోని కాంతినగర్‌లో ఉన్న శ్రీశాంతినికేతన్ సీబీఎస్ఈపాఠశాలలో నంద్యాల జిల్లా క్రీడాభారతి ఆధ్వర్యంలో నిర్వహించబడునని నంద్యాల జిల్లా క్రీడాభారతి ప్రతినిధులు తెలిపారు అండర్-13 మరియు అండర్-16 విభాగాలలో(పాఠశాల బాలురకు మాత్రమే) వేరు వేరుగా నిర్వహించబడునని,వివరాలకు 9010451585, 9985220205, 9652884883 మొబైల్ నంబర్లు సంప్రదించాలని తెలిపారు.

# గాయపడ్డ గొర్రెలకు వైద్య సేవలు



మృతి చెందిన పొట్టేళ్లను పరిశీలిస్తున్న వైద్యులు

**శిరివెళ్ల, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని యర్రగుంట్ల మేజర్ గ్రామ పంచాయతీలో సోమవారం రాత్రి గొర్రెల మందలపై వీధి సింహాలు దాడిచేయడంతో ఐదు పొట్టేళ్లు మృతి చెందగా మరో రెండు గాయపడ్డాయి. గాయపడిన గొర్రెలకు శిరివెళ్ల పశు వైద్యులు దస్తగిరి, ప్రతాప్‌లు వైద్య సేవలు అందించారు. గొర్రెల యజమాని మల్లికార్జున ఇన్సూరెన్స్ చేసుకోకపోవడం వల్ల భీమా సౌకర్యం వర్తించదని వైద్యులు తెలిపారు. నష్టపోయిన రైతుకు ప్రభుత్వం సాయం చేయాలని పలువురు కోరుతున్నారు.

# ఆదోనిని ప్రత్యేక జిల్లాగా ప్రకటించాలి

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పశ్చిమ ప్రాంత అభివృద్ధి కోసం ఆదోనిని ప్రత్యేక జిల్లాగా ప్రకటించాలని రాష్ట్ర టిడిపి రైతు విభాగం అధికార ప్రతినిధి నరవరమా కాంతరెడ్డి. పెద్దకడబూరు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కంభళదిన్నే ఆనందురాజులు డిమాండ్ చేశారు. మంగళవారం ఆదోని పట్టణంలో జెఏసి అధ్వర్యంలో జరిగుతున్న రిలే నిరాహార దీక్ష శిబిరం వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పశ్చిమ ప్రాంత మైన ఆదోని అన్ని రంగాల్లో పూర్తిగా వెనుక బడి పోయిందనివారు అన్నారు. అంతేకాకుండా ఆదోని పట్టణాభివృద్ధికి ఆదోనిని ప్రత్యేక జిల్లా చేయడమే ఏకైక మార్గం అని వారు అన్నారు.



# 23 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** కోవెలకుంట్లలోని గాంధీనగర్‌లో అక్రమంగా రేషన్ బియ్యంను దాచి ఉంచారన్న సమాచారంతో విజిలెన్స్ ఎస్సై ప్రసాద్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి 23 క్వింటాళ్ల రేషన్ బియ్యంను స్వాధీనం చేసుకున్నారు. ప్రజల నుంచి బియ్యం కొనుగోలు చేసి సుబ్బరాయుడు అనే వ్యక్తి అక్రమంగా నిల్వ ఉంచారన్న సమాచారంతో దాడులు చేసి రేషన్ బియ్యంను స్వాధీనం చేసుకుని సుబ్బరాయుడుపై కేసు నమోదు చేసి తహశీల్దార్ సిబ్బందికి రేషన్ బియ్యంను అప్పగించినట్లు విజిలెన్స్ ఎస్సై తెలిపారు.

## గోనెగండ్లలో బాలుర ఎస్సీ హస్టల్ను ఏర్పాటు చేయాలి

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన గోనెగండ్లలో బాలుర ఎస్సీ హస్టల్ను పాత ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేయాలని బీఎస్ పీ తాలుకా అధ్యక్షుడు ఆంద్రి బంగారప్ప, బాఎస్ఎఫ్ రాయ లసీమా ఇన్చార్జి బొగ్గుల హనుమన్న డిమాండ్ చేశారు. మంగళవారం ఎంఈవో కార్యలయంలో ఎంఈవో నీలకంఠకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోనెగండ్లలో గతంలో ఎస్సీ హస్టల్ ఉండేదని అది పాత ఎంపీడీవో కార్యాలయం లో ఉండేదన్నారు. ప్రస్తుతం కూడా ఎస్సీ బాలుర హస్టల్ను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ తాలుకా కోశాధికారి బాలు, వీరపోగు లక్ష్మన్న పాల్గొన్నారు.



వినతి పత్రం అందజేస్తున్న బీఎస్పీ తాలుకా అధ్యక్షుడు బంగారప్ప

## క్రీడాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా : మంత్రి టీజీ భరత్


పతకాలు సాధించిన క్రీడాకారులతో మంత్రి టీజీ భరత్

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** జిల్లాలో క్రీడాభివృద్ధితో పాటు క్రీడకారుల సంక్షేమానికి నిరంతరం టీజీవి సంస్థలు కృషి చేస్తాయని మంత్రి టీజీ భరత్ అన్నారు. ఇటీవల దక్షిణ స్థాయి భారత స్థాయి సిలంబం పోటీల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులను మంగళవారం నగరంలోని ఆయన నివాసంలో ఘనంగా సత్కరించారు. జిల్లా కార్యదర్శి మహావీర్ మాట్లాడుతూ దక్షిణ భారత స్థాయిలో జిల్లా క్రీడాకారులు అనేక పతకాలు సాధించారన్నారు.

## మేయర్ బివై.రామయ్య సంచలన నిర్ణయం

**:- జగన్ మళ్లీ సిఎం అయ్యేంతవరకు దీక్ష**


మాట్లాడుతున్న మేయర్ బివై రామయ్య

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** కర్నూలు నగర మేయర్ బివై రామయ్య సంచలనమైన నిర్ణయాన్ని ప్రకటించారు. మంగళవారం మేయర్ తన క్యాంపు కార్యాలయంలో మాజీ సిఎం జగన్ మోహన్ రెడ్డి సతీమణి జన్మదిన వేడుకల్లో భాగంగా మీడియాతో మాట్లాడారు. మరోసారి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అయ్యేవరకు తాను ఈ దీక్షలో కొనసాగుతానని ప్రకటించారు. రాబోవు 1000రోజుల్లో కూటమి ప్రభుత్వం కౌంట్‌డౌన్ అవుతుందన్నారు. సిఎం జగన్ సంకల్ప దీక్ష పేరుతో బ్లూకలర్ చొక్కా, ప్యాంటు ధరించి ఉంటానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి అధ్యక్షుడు ఎస్‌వి మోహన్ రెడ్డి, వైకాపా రాష్ట్ర నాయకుడు రాంపుల్లయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోండి

**కలెక్టర్‌ను కోరిన ఎమ్మెల్యే కోట్ల**


కలెక్టర్ రాజకుమారి గణియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోట్ల

**డోన్, మేజర్‌న్యూస్:** డోన్ నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధి, నీటి సరఫరా, విద్యుత్ సదుపాయాలు, ప్రభుత్వ కార్యాలయాల పనితీరు మెరుగుదలతో పాటు పలు ప్రజావసరాల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న వనరులు సమర్థంగా వినియోగించబడేలా నిరంతరం పర్యవేక్షణ చేస్తామని కలెక్టర్, ఎమ్మెల్యే కోట్లకు హామిచ్చారు.

**ఏపిఎస్ఎస్‌డిసిఎల్ ఎండి డాక్టర్ మనజీర్ జిలానినీ కలిసిన**

## ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి


మనజీర్ జిలాని సమూన్‌ను కలిసిన ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్:** మంగళగిరిలోని ఐహెచ్‌సి కార్పరేట్ బిల్డింగ్‌లోని కమిషనరేట్ ఆఫ్ అగ్రికల్చర్ నందు డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్, రాష్ట్ర సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ లిమిటెడ్ ఎండిగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ మనజీర్ జిలానీ సమూన్ ఐఏఎస్‌ను ఏపి రాష్ట్ర విత్తనాభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు.

## కర్నూలు జిల్లా నూతన డిఈఓగా సుధాకర్


సుధాకర్, డిఈఓ

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** కర్నూలు జిల్లా విద్యా శాఖ అధికారిగా ఎల్ సుధాకర్‌ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి కోన శశిధర్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. సుధాకర్ ప్రస్తుతం విశాఖపట్నం జిల్లా భీమునిపట్నంలోని డేట్ కలాశాలలో సీనియర్ లెక్చరర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం కర్నూలు డిఈఓగా పనిచేస్తున్న శామ్యూల్ పాల్‌కు ఎఫ్ఏసి విధుల నుంచి రిలీవ్ చేస్తూ ఆయన ఉత్తర్వులు జారీ చేశారు.

## జిల్లా హార్టికల్చర్ అధికారి దృష్టికి కొత్తిమీర రైతుల సమస్యలు


కొత్తిమీర రైతులతో మాట్లాడుతున్న డివిజన్ హార్టికల్చర్ అధికారి శ్రీవాణి


గోనెగండ్లలో మిరప పంటను పరిశీలిస్తున్న దృశ్యం

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** కొత్తి మీర రైతులకు సహయంగా చర్యలు తీసుకుంటామని అందులో బాగంగా కొత్తి మీర రైతుల ధర లేక ఇబ్బంద పడుతున్న విషయంను జిల్లా హార్టికల్చర్ అధికారి దృష్టికి తీస కుపోయి తగు సహయక చర్యలు తీసుకుంటామని ఎమ్మిగనూరు డివిజన్ హార్టికల్చర్ అధికారి శ్రీవాణి తెలిపారు. మంగళవారం గోనెగండ్లలోని కొత్తిమీర, మిరప, టమోటా, బం తిపూలు, కనకం బారాల తోటలను ఎమ్మిగనూరు హార్టికల్చర్ అధికారి శ్రీవాణి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కొత్తి మీర రైతులతో ఆమె మట్లాడుతూ ధర పలకని పంటలను ఎందుకు సాగు చేసుకున్నారని ప్రశ్నించారు. అయితే రైతులు నెల రోజుల పంట కావున సాగు చేసుకున్నామని బదులిచ్చారు. కొత్తి మీర కు గిట్టు బాటు ధర కల్పించు ందుకు గాను జిల్లా హార్టికల్చర్ అధికారితో మాట్లాడి రైతుబజార్లలో గిట్టుబాటు ధర కల్పించేలా కృషి చేస్తామని అన్నారు. అలాగే ముసురు మంచుతుండటంతో మిరప పంట కూడా బూడిద తెగులు, ఆకు మచ్చ, వైరస్ ఉధృతి, ఉన్నాయన్నారు బూడిద తెగులుకు నీటిలో కరిగే గంధకం 3గ్రాములు ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. పచ్చతెగులుకు హేక్సాకనాజోల్ 2 ఎంఎల్‌ను ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. తామర పురుగు, నల్లి, వైరస్ వల్ల ఆకు ముడత వస్తుందని దీనికి గాను పసుపు రంగు నీలిరంగు అట్టలు ఎకరంకు 15 నుంచి 20 చొప్పున అమర్చుకోవాలని సూచించారు. పొలం చుట్టు సజ్జ, మొక్కజొన్న, కందిపంటలు సాగు చేసుకోవాలన్నారు. అలాగే పంట వ వైద్యంలో అక్కడక్కడ బంతిపూలు, ఆముద ఎర పంటలు గా వేసుకోవాన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది షఫీ రైతులు పాల్గొన్నారు.

## భర్తకు అన్నింటిలో అండగా ఉంటున్న భారతమ్మకు జన్మదిన శుభాకాంక్షలు

**:- వైకాపా రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేందర్ రెడ్డి**


భారతమ్మ జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న సురేందర్ రెడ్డి

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** జననేత ప్రజల హృదయాలను గెలుచుకున్న నాయకుడు, మాజీ సిఎం జగన్‌మోహన్ రెడ్డి సతీమణి భారతిరెడ్డి జన్మదిన వేడుకలను వైసిపి రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేందర్ రెడ్డి తన కార్యాలయంలో కేక్‌కట్ చేసి అభిమానుల సమక్షంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి కోడలిగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి భార్యగా పిల్లలను తీర్చిదిద్దడంలో మంచి తల్లిగా ఆడపడుచులకు అక్కగా, సాక్షి ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియాను ఒంటిచేత్తో రాణిస్తున్న జగనన్న అర్థాంగి ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇందిరాగాంధీ నగర్ మల్లికార్జున, వెంకటేశ్వరరెడ్డి, నాని, ముకేష్, జొన్నన్, జయకృష్ణ, పవన్, చంద్రశేఖర్ రెడ్డి, తిరుమల్ రెడ్డి, ఆనందరెడ్డి, నాగేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంత్రాలయం పోలీస్‌స్టేషన్‌ను జిల్లా ఎస్పీ ఆకస్మిక తనిఖీ



రికార్డులను తనిఖీ చేస్తున్న జిల్లా ఎస్పీ

**మంత్రాలయం, మేజర్‌న్యూస్ :** పోలీస్ వారోత్సవాల్లో మంత్రాలయం పోలీస్ స్టేషన్‌ను కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మంగళవారం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, పోలీస్‌స్టేషన్‌లో నమోదైన కేసుల్లో పెండింగ్ కేసులు వాటి స్థితిగతులు, నింధితులను అరెస్టు, కేసుల ధర్యాప్తులు వాటి పురోగతిపై కేసుల పైళ్లను క్షుణ్ణంగా పరిశీలించారు. రోడ్డు ప్రమాదాల నివారణ చర్యల గురించి పోలీసులను అడిగి తెలుసుకున్నారు. డ్రంకెన్ డ్రైవ్, ఒపెన్ డ్రింకింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించి తనిఖీలు చేపట్టి, కేసులు నమోదు చేసి శిక్షలు పడేవిధంగా చేయాలన్నారు. విజిబుల్ పోలిసింగ్ చేయాలన్నారు. బాధజతులు పోలీస్‌స్టేషన్‌ను ఆశ్రయించినప్పుడు వారి సమస్యల పరిష్కారం చూపాలన్నారు. అనంతరం సైబర్‌నేరాలపై అవగాహన కల్పించారు. అంతకుముందు ఎమ్మిగనూరు డిఎస్పీ భార్గవి, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ పుష్పగుచ్ఛమిచ్చే స్వాగతం పలికారు. మంత్రాలయం సిఐ రామానుజుల ఆధ్వర్యంలో ఆయనకు పోలీసుల గౌరవ వందనం చేశారు. జిల్లా ఎస్పీ వెంట సిఐ రామాంజులు, ఎస్.ఐ శివాంజల్, హెడ్ కానిస్టేబుల్ లక్ష్మి నారాయణ, ఆంజనేయులు, కానిస్టేబుల్ సోమశేఖర్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## స్టాక్ రిజిస్టర్, భౌతిక నిలువలు సమంగా ఉండేలా చూసుకోవాలి

**- ఎరువుల దుకాణాల ఆకస్మిక తనిఖీలు -జిల్లా వ్యవసాయ అధికారి నున్నా వెంకటేశ్వర్లు**


స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలిస్తున్న జిల్లా అధికారి వెంకటేశ్వర్లు

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** ఎరువుల దుకాణాదారులు స్టాక్ రిజిస్టర్, భౌతిక నిలువలు సమంగా ఉండేలా చూసుకోవాలని, అలాగే స్టాక్ బోర్డు ప్రతి రోజూ అబ్‌డేట్ చేయాలని జిల్లా వ్యవసాయాధికారి నున్నా వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం జిల్లా వ్యవసాయాధికారి వెంకటేశ్వర్లు, మండల వ్యవసాయాధికారి ప్రసాద్‌రావులు నంద్యాలలోని ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా జేవీసీ ఆగ్రో కెమికల్స్‌లో స్టాక్ రిజిస్టర్, బిల్ బుక్స్, ఇన్వాయిస్‌లు, పలు ధ్రువపత్రాలు తనిఖీ చేశారు. యూరియా, డీఏపీ భౌతిక నిలువలు, ఈపాస్ మిషన్‌లలో ఉన్న స్టాక్ వివరాలను సరి చూశారు. అలాగే వారికి వచ్చిన ఎరువుల స్టాక్‌లను, వారు రిటైల్ డీలర్లకు వేసిన బిల్లులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయాధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దుకాణాలలో స్టాక్ రిజిస్టర్, భౌతిక నిలువలు సక్రమంగా నిర్వహించుకోవాలని, ప్రతి ఎరువుల, పురుగుల మందుల యజమానులు ప్రభుత్వం నుంచి అనుమతులు ఉన్న ఎరువులు, పురుగులమందులు మాత్రమే అమ్మాలని అన్నారు. అలాగే స్టాక్ బోర్డుపై ప్రతి రోజు నిల్వల వివరాలు, దరలను వేయాలని అన్నారు. ఎరువులు, పురుగుల మందులు కొన్న ప్రతి రైతుకు ఖచ్చితంగా బిల్లులు ఇవ్వాలని అన్నారు. అలాగే ఐఎఫ్ఎంఎస్ మెషిన్ ద్వారా బిల్లులు వేయాలని, ఎరువులను కృత్రిమ కొరత సృష్టించి గరిష్ట చిల్లర ధర కన్నా ఎక్కువగా అమ్మితే వారిపై ఎఫ్‌సీవో 1985 ప్రకారం చర్యలు తీసుకుంటామని అన్నారు.

**గ్రామ సచివాలయాన్ని ఆకస్మీకంగా**

## ఎమ్మెల్యే తనిఖీ

**డోన్, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని చిన్నమల్కాపురం గ్రామంలోని గ్రామ సచివాలయాన్ని డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సచివాలయంలో ప్రజలకు అందుతున్న సేవలపై అధికారుల నుంచి వివరాలు తెలుసుకొని, రికార్డులను పరిశీలించారు. సేవల నాణ్యతను మెరుగుపరచాల్సిన అంశాలపై సూచనలు ఇచ్చి, ప్రజలు సకాలంలో, పారదర్శక సేవలు అందుకునేలా అధికారులు కట్టుబడి ఉండాలని సిబ్బందికి సూచించారు.

